ప్రజాశక్తి

బుధవారం 6 ఆగస్టు 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



గుంటూరులో విద్యుత్ కార్యాలయం వద్ద నిరసనలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు

ఇసుక విక్రయాల్లో గోల్‌మాల్



- ప్రభుత్వ ఆదాయానికి గండి
- వినియోగదారులకు తగ్గని భారం
- ఉచితానికి తూట్లు పొడుస్తున్న
- కూటమి నేతలు అధికారుల ప్రేక్షక పాత్ర

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు,పల్నాడు జిల్లాల్లో ఇసుక కొరత పెరుగుతోంది. ఇటీవల కృష్ణా పరివాహక ప్రాంతానికి 3 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం రావడంతో ఇసుక కృష్ణానదిలోని పలు రీచ్‌ల వద్ద తవ్వకాలు నిలిచిపోయాయి.వరద వస్తుందని ముందే ఊహించిన ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేసింది. ఇసుక డిపాజిట్లను ఉంచాలని సూచించింది. అయినా అవసరం మేరకు ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచలేదు. జిల్లాలో ఉచిత ఇసుక విక్రయాల్లో ఇప్పటికే అనేక అక్రమాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం రీచ్‌ల వద్ద తీసి నిల్వ చేసిన ఇసుక తెలంగాణకు తరలిపోయినట్టు తెలిసింది. దీంతో జిల్లాలో ఇసుక కొరత పెరిగింది. ఇసుక ధరలు కూడా తగ్గడం లేదు. ప్రభుత్వం నిర్ధేశించినమార్గదర్శకాల ప్రకారం విక్రయాలు జరగడం లేదు. ఇష్టారాజ్యంగా ధరలు నిర్ణయిస్తున్నారు. రవాణా ఛార్జీల భారం పేరుతో ఛార్జీలను పెంచుతున్నారు. ఆరు టైర్ల లారీ ఇసుక గరిష్టంగా రూ.6 వేలుకు గుంటూరు చేరాల్సి ప్రస్తుతం రూ.15వేలకు విక్రయిస్తున్నారు. మరో వైపు రవాణా శాఖ అధికారులు, పోలీసులు కలసి ఉచిత ఇసుక విధానానికి గండి కొడ్తున్నారని గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఇసుక సరఫరా చేసే లారీల యజమానులు గత నెలలో గుంటూరుకు సమీపంలో గోరంట్ల వద్ద ధర్నా చేశారు. ఒక్కో లారీకి రూ.18 వేలు రవాణా శాఖ అధికారులకు, రూ.3 వేలు పోలీసులకు ఇస్తున్నామని లారీల యజమానులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ధర్నా తరువాత ఈ సొమ్ము వసూలులో కొంత తగ్గించారు. కానీ రెండుశాఖల అధికారులకు మామూళ్లు ఇవ్వక తప్పడం లేదని చెబుతున్నారు. వీరికి మామూళ్లు ఇస్తున్నామని ప్రభుత్వానికి గండికొట్టే విధంగా లారీల యజమానులు వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా లారీలకు పరిమితికి మించి ఇసుక తీసుకువస్తున్నారు. ఇసుక కింద పడకుండా ఇటూ అటూ చెక్కులు పెట్టి పైన గ్రీన్ మ్యాట్‌వేసి పరిమితికి మించి ఇసుక రవాణా చేస్తున్నారు. స్టాకు పాయింట్ల నుంచి వినియోగదారులకు, బిల్డర్లుకు సరఫరా చేసే టిప్పర్లు, లారీల ఎత్తు పెంచేస్తున్నారు. దీంతో 10 టన్నులు పోయాల్సిన లారీలో 15 టన్నులు, 15 టన్నులు పోయాల్సిన టిప్పర్లలో 20 టన్నులు రవాణా చేస్తున్నారు. దీంతో రీచ్‌లు, నిల్వ పాయింట్లలో ఇసుక నిల్వలు మాయం అవుతున్నాయి. కాటా ఒక విధంగా, లోడ్ మరో విధంగా చేస్తున్నారు. ట్రాక్టర్ ట్రక్కులో 4.5 టన్నులకు మించి లోడ్ చేయకూడదు. కానీ ఆరు నుంచి ఏడు టన్నుల వరకు తీసుకువెళ్తున్నారు. 6 టైర్ల లారీలో 10 మెట్రిక్ టన్నులు, పెద్ద లారీల్లో 18నుంచి 35 మెట్రిక్ టన్నుల వరకు అనుమతిస్తారు. అయితే ప్రతి వాహనంలో అదనంగా ఐదారు టన్నులు ఎక్కువగా లోడ్ చేస్తున్నారు. ఎత్తుగా ఉన్న ఇసుక కన్పించకుండా పట్టాలు కప్పడం, జారిపోకుండా రెండు వైపులా చెక్కలు అమర్చడం పరిపాటిగా మారింది. వే బిల్లులు మాత్రమే లారీలో గరిష్టంగా ఎంత లోడ్ చేస్తారో ఇదే మోతాదుకు బిల్లులు చేస్తారు. అదనంగా అక్రమంగా ఒక్కో వాహనానికి ఐదు టన్నులు తరలిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఎవరి మామూళ్లు వారు తీసుకుని గప్‌చుప్‌గా ఉంటున్నారు. అలాగే మనిషిని బట్టి ఇసుక రీచ్ లలో ధరలు నిర్ణయిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. బిల్లులు కూడా సరిగా జారీ కావడంలేదు. కూటమి ప్రభుత్వంలోని కీలక నేతల అండదండలు ఉండటంతో రీచ్‌ల వద్ద రీచ్ యజమానులు బాహాటంగా చెబుతున్నారని తెలిపారు. రాయపూడి, లింగాయపాలెం, గుడిమెడ, మల్లాది, కోనూరు, మున్నంగి, పెదకూరపాడు నియోజకవర్గంలో పలు అనధికార రీచ్‌ల వద్ద ఇసుక విక్రయాల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. వివిధ శాఖల అధికారులకు మామూళ్లు ఇవ్వడం వల్ల ఎవరికి వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకునే వరకూ ఉద్యమం

ప్రజాశక్తి-గుంటూరు, నరసరావుపేట

విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సిపిఎం, వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గుంటూరులో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం కొత్తపేటలోని విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ముస్తాక్ అహ్మద్‌కు డిమాండ్స్‌పత్రం అందచేశారు. ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్‌కుమార్, సిఐటియు నగర తూర్పు, పశ్చిమ కార్యదర్శులు కె.శ్రీనివాస్, బి.ముత్యాలరావు, ఉపాధ్యక్షులు నలినీకాంత్, ప్రజాపోరు నాయకులు మేకల రవి, రైతుకూలీ సంఘం నాయకులు నరసింహారావు తదితరులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపుచ్చిన నారా లోకేష్ ఇప్పుడు ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. బలవంతంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు మారినా దోపిడీ మాత్రం ఆగట్లేదన్నారు. అదానీకి లాభాలు కట్టబెట్టేందుకు గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం పనిచేస్తున్నాయన్నారు. స్మార్ట్

▶ 2లో



నరసరావుపేటలో నిరసన

బంగారపు ఖనిజాన్ని విక్రయిస్తానంటూ మోసం

స్నేహితుడు వద్ద రూ.70 లక్షల దోపిడీ

ప్రజాశక్తి - మేడికొండూరు

వారిద్దరూ స్నేహితులు బంగారం వ్యాపారంలో నిష్ణాతులు. ఇద్దరూ కలిసి పనిచేసిన అనుభవం ఉంది. ఒకరిపట్ల ఒకరు మంచి నమ్మకస్తులు. వేరువేరు ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. ఒక వ్యక్తి మరో వ్యక్తిని మోసం చేయాలని పన్నాగం పన్నాడు. తమ వద్ద ఉన్న బంగారపు ఖనిజం తక్కువ ధరకు విక్రయిస్తామని నమ్మబలికాడు. అది నమ్మిన స్నేహితుడు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని వచ్చిన వ్యక్తిని దారి కాచి సినీ పక్కిలో గుర్తుతెలియని వ్యక్తులతో బెదిరించి నగదు బ్యాగ్ ని తీసుకుని వెళ్లిన సంఘటన సోమవారం అర్ధరాత్రి మేడికొండూరు సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్ర సంఘ్లీ జిల్లాకు చెందిన మాని జగదీష్, రంజిత్ మారుతి పటేల్ ఇద్దరూ కొన్ని సంవత్సరాల క్రితం మహారాష్ట్ర నుంచి రాజమండ్రిలో ఒక బంగారపు షాపులో పనిచేస్తున్నారు. వీరిలో మాని జగదీష్ రాజమండ్రి నుంచి విజయవాడకు సమీపంలోని గుంటుపల్లిలో మకాం మార్చాడు. రంజిత్ మారుతీపటేల్ రాజమండ్రిలోనే ఉంటున్నాడు. ఎవరి వ్యాపారం వారు చేసుకుంటున్నారు. ఈనేపధ్యంలో రంజిత్ అనే వ్యాపారి జగదీష్‌కు ఫోన్ చేసి తన వద్ద బంగారం ఖనిజం ఉందని, కిలో రూ.59 లక్షలు ధరగా చెప్పాడు. బంగారు ఖనిజాన్ని

2 లో

రాజధాని పనులు వేగవంతం

రాజధానిలో పర్యటించిన మంత్రి నారాయణ

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని నిర్మాణ పనులు వేగవంతమయ్యాయని, ఎవరెన్ని కుట్రలు పన్నినా మూడేళ్ళలో రాజధానిని నిర్మిస్తామని మున్సిపల్ శాఖా మంత్రి పి నారాయణ చెప్పారు. అమరావతి అభివృద్ధి సంస్థ (ఎడిసి) ఛైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారధితో కలిసి మంత్రి రాజధాని పనులను మంగళవారం పరిశీలించారు. శాఖమూరు రిజర్వాయర్, కొండవీటివాగు, గ్రావిటీ కెనాల్‌తో పాటు అనంతవరంలోని పార్కు ను పరిశీలించిన అనంతరం మంత్రి మాట్లాడారు. అమరావతి నిర్మాణానికి సంబంధించి అన్ని పనులు వేగంగా జరుగుతున్నాయని, వచ్చే మార్చి నాటికి అధికారులు, ఉద్యోగులకు సంబంధించిన 4 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. కాలువలు, రిజర్వాయర్ల పనులు వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. అమరావతిలో పనులే జరగడం లేదని ఆరోపణలు చేస్తున్న వారు క్షేత్రస్థాయికి వచ్చి చూడాలన్నారు. అమరావతిలో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి 2014-19 మధ్యలోనే టెండర్లు పూర్తిచేసి పనులు కూడా ప్రారంభించాం.. వైసిపి ప్రభుత్వం మూడుముక్కలాటతో మొత్తం నాశనం చేసిందని,

2 లో



రాజధానిలో పర్యటిస్తున్న మున్సిపల్ శాఖా మంత్రి పి నారాయణ, ఎడిసి ఛైర్ పర్సన్ లక్ష్మీ పార్థ సారధి

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుడు ఆత్మహత్యాయత్నం

సమ్మెలో పాల్గొన్నందుకు అధికారులు వేధిస్తున్నారంటూ ఆరోపణ

▶ 2లో

బంగారపు ఖనిజాన్ని విక్రయిస్తానంటూ మోసం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపాడు. ఇందుకు సొమ్ము సిద్ధం చేసుకోవాలన్నారు. అయితే తన వద్ద రూ.70 లక్షలు ఉన్నాయని, రెండు కేజీల ఖనిజం ఇవ్వమని జగదీష్ కోరాడు. ఇందుకు మారతీపటేల్ అంగీకరించారు. జగదీష్ తన బంధువుల వద్ద డబ్బు తీసుకుని రూ.70 లక్షలు ఉన్నట్టు మారుతీపటేల్‌కి చూపించాడు. ఇందుకు ప్రతిగా పటేల్ తన వద్ద ఉన్న రెండు కేజీల బంగారు ఖనిజాన్ని చూపాడు. సత్తెనపల్లి వద్ద బంగారు ఖనిజాన్ని కరిగించి ఇస్తానని పటేల్ నమ్మబలికాడు. వీరిద్దరు కలిసి వేర్వేరు వాహనాల్లో గుంటూరు జిల్లా మేడికొండూరు నుంచి సత్తెనపల్లి వైపు బయలుదేరారు. మేడికొండూరు దాటేసమయంలో మరో నలుగురు కలిసి వేరే వాహనంలో వచ్చి జగదీష్ వద్ద ఉన్న రూ.70 లక్షల బ్యాగ్ లాక్కున్నారు.నల్గురులో ఇద్దరు పోలీసు దుస్తుల్లో మరొఇద్దరు సాధారణ దుస్తుల్లో ఉన్నట్టు జగదీష్ ఫిర్యాదులో పేర్కొన్నారు. మారుతీపటేల్ తనను మోసం చేసి తన మనుషులతో తన సొమ్మును తీసుకువెళ్లారని సతీష్ ఆరోపించారు. తాము ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులమని, సోమవారం విజయవాడ వచ్చి కలవాలని చెప్పి వెళ్లిపోయారు. వీరితో మారుతీపటేల్ కూడాపారిపోయాడు. దీంతో ఈ షాక్‌కు గురైన జగదీష్ తొలుత సత్తెనపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా తమ పరిధి కాదని మేడికొండూరులో ఫిర్యాదు చేయాలని సూచించారు. మేడికొండూరులో ఫిర్యాదు చేయగా జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ పర్యవేక్షణలో మేడికొండూరు పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

రాజధాని పనులు వేగవంతం

(మొదటి పేజీ తరువాయి)

రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న టెండర్లు రద్దు చేయడంతో పాటు ఇతర ఆర్థిక అంశాలను కొలిక్కి తీసుకొచ్చి పాత నిర్మాణాలపై ఐఐటీ నిపుణులతో అధ్యయనం చేసి ముందుకెళ్తున్నామన్నారు. రోడ్లు,డ్రైనేజి పనులు కూడా దాదాపు పూర్తి కావచ్చినట్లు చెప్పారు. రాజధానిలో వరద ముంపు నివారణ కోసం కాలువల డిజైన్లు నెదర్లాండ్స్ అధికారులతో చేయించామన్నారు. రాజధానిలో కొండవీటి వాగు 23.6 కిమీ,పాలవాగు 16.5 కిమీ,గ్రావిటీ కెనాల్ ను 7.843 కిమీలు మొత్తంగా 47.94 కిమీ మేర కాలువలను వెడల్పు చేసి లోతుగా తవ్వుతున్నామన్నారు. శాఖమూరు రిజర్వాయర్ ను 0.03 టిఎంసిల కెపాసిటీతో 50 ఎకరాల్లో, కష్ణాయపాలెం రిజర్వాయర్ ను 0.1 టిఎంసితో 190 ఎకరాల్లో, నీరుకొండ రిజర్వాయర్ ను 0.4 టిఎంసి ల కెపాసిటీతో 440 ఎకరాల్లో నిర్మిస్తున్నట్లు మంత్రి చెప్పారు.వర్షాల కారణంగా కాలువల పనులు కొంచెం నెమ్మదిగా సాగుతున్నాయని అన్నారు.2027 అక్టోబర్ లోగా ఆయా పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ వచ్చే ఏడాది చివరకు పూర్తిచేసేలా వేగంగా పనులు జరుగుతున్నాయని మంత్రి చెప్పారు.బ్లూ- గ్రీన్ రాజధానిగా అమరావతి ఉండేలా 30 శాతం పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.కష్ణా రివర్ ఫ్రంట్ అభివద్ధి పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు.ట్రంక్ రోడ్లు పనులు ఇప్పటికే ప్రారంభం కాగా లేఅవుట్ రోడ్లకు త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు.రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో గతంలో పాతిన సరిహద్దు రాళ్లు తొలగిపోయాయని,తాజాగా ఆయా లేఅవుట్ లలో మౌళికవసతులు కల్పించే కాంట్రాక్ట్ ఏజెన్సీలు సరిహద్దు రాళ్లను పాతుతాయని తెలిపారు.900 మంది రాజధాని రైతులకు వివిధ కారణాలతో కౌలు నిధులు పెండింగ్ లో ఉన్నాయని, సుమారు 25 వేల మందికి ఈ ఏడాది కౌలు నిధులు జమ చేయాల్సి ఉండగా నిన్నటి వరకూ రకరకాల కారణాలతో 7 వేల మందికి జమ కాలేదన్నారు.తాజాగా పెండింగ్ లో ఉన్న నిధులు కూడా అకౌంట్లలో జమ అయ్యాయని, బ్యాంకు అకౌంట్ తప్పుగా ఉండటం,కొంతమంది మరణించడం,మరికొంతమంది భూమి అమ్ముకోవడం వంటి కారణాలతో 900 మందికి కౌలు సొమ్ము జమకాలేదన్నారు.అటువంటి అకౌంట్లను మరోసారి పరిశీలిస్తున్న న్నట్లు మంత్రి తెలిపారు.కౌలు నిధులు జమకాని రైతులు వెబ్ సైట్లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై సింగపూర్ ప్రభుత్వానికి ఎంతో నమ్మకం ఉందని,గత ప్రభుత్వం సింగపూర్ కు మన సీఐడీ అధికారులను పంపించి వారిపై విచారణ చేయించడంతో సింగపూర్ - ఎపి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయని,తిరిగి ఆ సంబంధాలు పునరుద్ధరించేందుకే చంద్రబాబు సింగపూర్ వెళ్లారని అన్నారు. చంద్రబాబుకు అన్ని విధాలా సహకరిస్తామని సింగపూర్ ప్రభుత్వం తెలిపిందన్నారు. సింగపూర్ నేషనల్ పార్క్స్ అథారిటీ సభ్యులు పదిరోజుల్లో అమరావతికి రానున్నారని మంత్రి వెల్లడించారు.

స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకునే వరకూ ఉద్యమం

మొదటిపేజీ తరువాయి

మీటర్ల వల్ల భవిష్యత్‌లో విద్యుత్ రేట్లు భారీగా పెరుగుతాయని, ఇప్పటికే వాణిజ్య సముదాయాలలో బిగించిన మీటర్ల వల్ల చార్జీలు పెరగటం చూస్తున్నామన్నారు. కొత్త మీటర్లకు అయ్యే ఖర్చును కూడా వినియోగదారుల వద్దే వసూలు చేస్తున్నారన్నారు. ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే అంగీకరించబోమని, అడ్డుకుంటామని హెచ్చరించారు. స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకొని, ట్రూఅప్, ఇందన సర్దుబాటు ఛార్జీలు ఉపసంహరించుకునే వరకూ విద్యుత్ ఉద్యమం ఆగదన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.లక్ష్మణరావు, నికల్సన్, ఖాసింవలి, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, విరిగినేని వెంకటేశ్వర్లు, జంగాల చైతన్య, ప్రజాపోరు నాయకులు పాడిబండ్ల కోటేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



తాడేపల్లిలో

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్మార్ట్ మీటర్లు విద్యుత్ సర్దుబాటు చార్జీలు విద్యుత్ సంస్కరణ పేరిట ప్రజలపై భారాలు మోపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మరో విద్యుత్ పోరాటం తప్పదని సిఐటియు పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఆంజనేయులు నాయక్ హెచ్చరించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లకు చార్జీలకు వ్యతిరేకంగా వామపక్ష రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని డి ఈ కార్యాలయం వద్ద నిరసన తెలిపి సంతకాల సేకరణ చేసిన వినతి పత్రం అందజేశారు. సిపిఎం 1వ పట్టణ కార్యదర్శి షేక్. సిలార్ మసూద్ అధ్యక్షతన డిఇ కార్యాలయం వద్ద జరిగిన నిరసనలో ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను గహాలకు బిగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఇప్పటికే దుకాణాలకు బిగించిన స్మార్ట్ మీటర్ల స్థానంలో పాత మీటర్లను బిగించాలని, విద్యుత్ సుంకాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒక వైపు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్మార్ట్ మీటర్ల బిగింపుకు అనుమతించని వారిని ఇబ్బంది పెట్టొద్దని అనుమతించిన వారి ఇళ్లకు మాత్రమే బిగించాలని చెబుతున్నప్పటికీ అదాని స్మార్ట్ మీటర్ల వలన ఎటువంటి ఇబ్బంది ఉండదని మాయ మాటలు చెప్పి శిరిడీసాయి కంపెనీ బలవంతంగా ఇళ్లకు బిగించడం తగదన్నారు. 93 నెలల పాటు మీటర్ కింద రూ 9 వేలు వసూలు చేస్తారని దీంతో రాష్ట్ర ప్రజలపై రూ 25 వేల కోట్ల భారం పడుతుందన్నారు. ఈ ప్రక్రియతో భవిష్యత్తులో ముందుగానే డబ్బులు చెల్లించి విద్యుత్ వినియోగించుకోవాల్సి వస్తుందని సమయానికి చేతిలో డబ్బులు లేకపోతే అంధకారంలో గడపాల్సి వస్తుందన్నారు. వినియోగాన్ని బట్టి యూనిట్ ధర అదనంగా వసూలు చేస్తారని ప్రధాని మోడీ కరోనా సమయంలో దొడ్డి దారిన తీసుకువచ్చిన విద్యుత్ సవరణ చట్టం పరిధిలోనే ఇవన్నీ జరుగుతాయన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ చట్టాన్ని అమలు చేయనని రాత పూర్వక హామీ ఇచ్చి దొడ్డి దారిన అమలు చేయాలని చూస్తుందన్నారు. విద్యుత్ సంస్కరణలపై టిడిపి, జనసేన, బిజెపి, వైసిపి ఒకటే విధానమన్నారు. ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన మోడీ ప్రజా సంక్షేమం కోసం కాకుండా కార్పొరేట్ల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్ బాష, సిపిఐ ఎంఎల్ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి ఉల్లిపాయల నాగేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు ఏవికె దుర్గారావు, మండల కార్యదర్శి డి శివకుమారి,2వ పట్టణ కార్యదర్శి సయ్యద్ రబ్బాని, నాయకులు మిరపకాయల రాంబాబు, షేక్ కరీముల్లా, డి సుభాష్ చంద్రబోస్, జిలాని మాలిక్, సిపిఐ నాయకులు సత్యనారాయణ రాజు, షేక్ సైదా, రాజు లక్షాధికారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశ క్తి - తాడేపల్లి

స్మార్ట్ మీటర్లు,ట్రూఅప్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం తాడేపల్లి నులకపేట సబ్ స్టేషన్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. విద్యుత్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు వద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుకె. ప్రభాకర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు కంచర్ల కాశయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన ఆరు హామీలను నెరవేర్చక పోగా ప్రజలపై సర్చార్జీల పేరుతో,స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ భారాలు మోపి బాదుడే బాదుడుకు తెరలేపేరని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత మంత్రి నారా లోకేష్ స్మార్ట్ మీటర్లను పగలగొట్టండని పిలుపునిచ్చి నేడు మాట తప్పారని ఎద్దేవ్ చేశారు. ఆదని కోసమే స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చారని



ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకనైనా సర్చార్జీలను తీసివేయాలని స్మార్ట్ మీటర్లను పెట్టటం ఆపివేయాలని డిమాండ్ చేశారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదాని, అంబానీలకు ఊడిగం చేస్తూ, సహజ వనరులతో పాటు వారికి కావలసిన అన్ని కూడా దోచిపెట్టడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతోటి మోడీకి వత్తాసు పలుకుతూ రాష్ట్రమంతా కూడా స్మార్ట్ మీటర్ బిగించాలని పన్నాగం చేస్తూ ఉందని ఆగ్రహం వెలిబుచ్చారు. దానివల్ల సామాన్య ప్రజలకు పేద ప్రజలపై పెను భారం పడుతుందని అన్నారు.తీరా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలు పెంచడమే కాకుండా స్మార్ట్ మీటర్లను బిగించడానికి సిద్ధంగా ఉందని తక్షణమే స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం కరెంటు ఏఈకి వినతిపత్రం అందజేశారు. సమస్యను అధికారుల దష్టికి తీసుకువెళ్తానని ఏఈ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్య లు బి.తులసి దాసు,డి వై ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు ఎంసూర్యరావు, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు అశోక్,సీఐటీయూ పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు, నాయకులు బూరగ వెంకటేశ్వరరావు, మహిళ సంఘం ఎస్ గిరిజ, ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య,రైతు నాయకులు గుంటక సాంబిరెడ్డి, బాషా,శీలం శ్యామ్, అనిల్, ప్రసాద్, కె.రాజు,చిన్నా, ఎస్ గిరిజ,డి. విజయ్ బాబు,కె. మేరీ, శాస్త్రి,కె. ప్రభాకర్, ఏ సి సి నాయకులు కె. స్టీవెన్,బి.ఏషయ్య,జగన్, మల్లేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచము అని చెప్పిన కూటమి ప్రభుత్వం మాట తప్పి ఒక్కసంవత్సరం కాలంలోనే 30 వేల కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపి బాదుడే బాదుడు ప్రారంభించిందని ప్రజా వేదిక నాయకులు ఎం రవి విమర్శించారు. అవినీతిపరుడు గౌతమ్ ఆదానితో స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని కొనసాగిస్తూ, వాటినివినియోగదారుల మీద రుద్దాలని చూడటం సరైనది కాదని అన్నారు.

ప్రస్తుతం పని చేస్తున్న మీటర్లను తొలగించి వా టి స్థానంలో 18 వేల రూపాయలు విలువ కలిగిన స్మార్ట్ మీటర్లను పెట్టి , ఆ స్మార్ట్ మీటర్ల డబ్బులు కూడా వినియోగదారుల నుంచి గుంజాలనుకోవడం చూస్తుంటే ఎడాపెడ విద్యుత్ పేరుతో భారాలు మోపి ప్రజల జేబులు ఖాళీ చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని ధ్వజమెత్తారు.పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఆదాని స్మార్ట్ మీటర్లను నిలిపివేయాలని రవి డిమాండ్ చేశారు.రాజకీయాలకతీతంగా ప్రజలందరూ ఐక్యమై విద్యుత్ బారాలను వ్యతిరేకించాలని రవి కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు టి బక్కిరెడ్డి,ఎస్ ఇమ్మానియేల్ రాజు,ఈమని రామారావు, వల్లభాపురం వెంకటేశ్వరరావు,కే జగదీశ్వర్ రెడ్డి,ఆర్ వి రాఘవయ్య,పి గాంధీ,బి కోటేశ్వరరావు,ఉండవల్లి పార్థసారధి,హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుడు ఆత్మహత్యాయత్నం

సమ్మెలో పాల్గొన్నందుకు అధికారులు వేధిస్తున్నారంటూ ఆరోపణ

-బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శివకుమార్

ప్రజాశక్తి తెనాలి

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుని ఆత్మహత్యాయత్నం పట్టణంలో కలకలం రేపింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు విధులనుంచి తొలగించడంతో మనస్తాపంతో సంబంధిత కార్మికుడు ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన మంగళవారం జరిగింది. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెలో పాల్గొన్నందుకు తనను టార్గెట్ చేసి డి ఈ, అతని అనుచరులు వేధింపులకు గురి చేస్తున్నారని బాధితుడు సెల్ఫీ వీడియో ద్వారా ఆరోపిస్తున్నాడు. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన చొప్పర దిలీప్ కుమార్ ఇంజనీరింగ్ విభాగంలో ఆప్కాస్ ద్వారా ఎంపికై దాదాపు ఏడు సంవత్సరాలుగా స్థానిక విఎస్సార్ కళాశాల వద్దనున్న వాటర్ వర్క్స్ లో పనిచేస్తున్నాడు. తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు మంగళవారం సెల్ఫీ వీడియో విడుదల చేశారు. తనను డి ఈ కె శ్రీనివాసరావు ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నారని, ఇటీవల జరిగిన మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమ్మెలో పాల్గొన్నందుకే తనను టార్గెట్ చేశారని, జీతం చెల్లింపులోనూ వివక్ష చూపుతున్నారని, డి ఈ తో పాటు నాన్ పిహెచ్ వర్కర్ షేక్ జానీ, అతని అన్న జానీ భాష, సతీష్ పాత వర్కర్లుగా చెప్పుకుంటూ వేధిస్తున్నట్లు చెప్పారు. మోటర్లలో నీరు చేరిన మాట వాస్తవమేనని, అయితే అధికారులు హెచ్చరించి చర్యలు తీసుకోవాల్సింది పోయి, విధులనుంచి తప్పించారని ఆరోపించారు. తాను మరణిస్తే అందుకు బాధ్యులు డి ఈ శ్రీనివాసరావు, షేక్ జానీ, అతని అన్న జానీ భాష, సతీష్ అని వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా వీడియోలో కోరాడు. అనంతరం విషం తీసుకున్నాడు. అతనిని కుటుంబ సభ్యులు తెనాలి జిల్లా వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేర్పించారు. ప్రస్తుతం అతని ప్రాణానికి ప్రమాదం లేదని వైద్యులు చెబుతున్నారు.

ఆరోపణలు అవాస్తవం...

విధి నిర్వహణలో అలసత్వాన్ని ప్రశ్నించినందుకు ఆరోపణలు

-కె శ్రీనివాసరావు, మున్సిపల్ డి ఈ, తెనాలి

జరిగిన ఘటనపై డిఇ కె శ్రీనివాసరావు మాట్లాడుతూ దాదాపు నెల రోజుల క్రితం దిలీప్ కుమార్ తో పాటు మరో ముగ్గురు వాటర్ ట్యాంక్స్ మోటార్ల వద్ద నైట్ డ్యూటీ చేస్తూ మోటర్లు ఆపకుండా వెళ్లిపోయారని, దానిపై తీసుకున్న చర్యలలో భాగంగా 20 రోజులు నలుగురికి ఆబ్సెంట్ వేసినట్లు చెప్పారు. ఆ సమయంలో ఇంచార్జి ఎమ్ఈ గా ఉన్న ఆకుల శ్రీనివాసరావు మరలా ఈ పరిస్థితి పునరావతం కాదని వారి నుంచి లిఖితపూర్వకంగా హామీ తీసుకున్నారని చెప్పారు. తిరిగి ఈనెల 4 న విధి నిర్వహణలో దిలీప్ కుమార్, మరో ఇరువురు మోటార్లు ఆపకుండా వెళ్లిపోయారని, ఉదయం 6:30 కు పరిశీలన నిమిత్తం వెళ్లి, మోటార్లను ఆపడం జరిగిందన్నారు. సోమవారం రాత్రి ప్రత్యామ్నాయంగా మరో ముగ్గురిని విధినిర్వహణలో ఉంచి, అలసత్వం ప్రదర్శించిన వారిని మున్సిపల్ ఇంజనీర్ ను కలవాల్సిందిగా సూచించామని, అయితే మంగళవారం ఉదయం మోటర్లు పరిశీలించేందుకు వెళ్లిన సమయంలో దిలీప్ తో పాటు మిగిలిన ఇరువురు అక్కడే ఉన్నారని, వారి నిర్లక్ష్యంపై ప్రశ్నించినందుకు, మిగిలిన ఇరువురు మౌనంగా ఉన్నప్పటికీ దిలీప్ కుమార్ తనతో వాగ్వివాదానికి దిగి, పోలీసులకు ఫిర్యాదు చేసి చనిపోతానంటూ బెదిరించినట్లు చెప్పారు.

బాధితునికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ....

బాధితుడిని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ వైద్యశాలలో పరామర్శించారు. వైద్యుల ద్వారా అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాల్సిందిగా కోరారు.

పెదకాకాని ఎంపిపి శ్రీనివాస్ అరెస్ట్

- వైసిపి జలకళ పథకంలో అవకతవకలే కారణం
- పోలీస్ స్టేషన్ ముందు అక్రమ అరెస్ట్ అంటూ బైఠాయించిన అంబటి మురళీకృష్ణ
- పోలీసులకు, వైసిపి కార్యకర్తల మధ్య వాగ్వాదం




నిరసన తెలుపుతున్న అంబటి మురళీకృష్ణ, పోలీసులకు నేతలకు మధ్య వాగ్వాదం

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలో మంగళవారం ఎంపీపీ తుళ్ళిమిల్లి శ్రీనివాస్ అరెస్ట్ తీవ్ర సంచలనం సృష్టించింది. గత ప్రభుత్వంలో వైయస్సార్ జలకల పథకంలో భాగంగా పేద రైతులకు పంట పొలాల్లో ఉచితంగా బోర్లు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అయితే దానిలో అవకతవకలు జరిగాయని తుళ్ళిమిల్లి వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరపగా మండలంలో మొత్తం 94 నుండి 100 బోర్లు వివిధ రైతు క్షేత్రాలలో వేశారని సుమారు కోటి 60 లక్షల పనులు జరిగాయన్నారు.బోర్లకు సంబంధించి అన్నపూర్ణ ఎర్త్ మూవర్స్ అనే కంపెనీని తెరపైకి తెచ్చి 100 అడుగుల బోర్లు వేసి 200 అడుగులు అని చెప్పి,పైపుల నాణ్యత కూడా తగ్గించి నాసిరకం పనులు చేశారన్నారు. ఎం పుస్తకాల్లో సైతం ప్రమీల రాణి కు సంబంధం లేకుండా పుస్తకాలు తయారు చేయించి వారే సంతకాలు పెట్టుకున్నారు అన్నారు. ప్రమీల రాణి అకౌంట్ నుండి 50 లక్షల రూపాయలు ఎంపీపీ అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ అయ్యాయి అన్నారు.ఈ కేసులో ఆరాధ్యుల సంగమేశ్వర రావు, దానబోయిన పాములు, దయానంద రెడ్డి, మురళీమోహన్ రెడ్డి నిందితులుగా ఉన్నారన్నారు. ఇది ఇలా ఉంటే:- పొన్నూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ అంబటి మురళీకృష్ణ పోలీస్ స్టేషన్ చేరుకొని ఎంపీపీ ది అక్రమ అరెస్టు అని ఎమ్మెల్యే నరేంద్ర ఆదేశాను సారమే పోలీసులు వ్యవహరిస్తున్నారని తీవ్రంగా ప్రతిఘటించారు. నాయకులతో పోలీస్ స్టేషన్ ముందు కూర్చొని ఎంపీపీ అరెస్టుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.వైసిపి శ్రేణులను అదుపులోనికి తీసుకొని ఎంపీపీ తుళ్ళిమిల్లి శ్రీనివాసులు కోర్టుకు తరలించారు.ఒక దశలో వైసీపీ శ్రేణులకు పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం నడిచింది.

రహదారి అభివృద్ధికి ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

మండలంలోని రావిపాడు గ్రామం నుండి రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామం వరకు రూ 1.75 కోట్ల నాబార్డ్ నిధులతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రహదారుల అభివఅద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల నిర్మాణం, మరమ్మతుల కోసం కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరంలో 2 వేల కి.మీ నూతన రహదారుల నిర్మాణం కోసం రూ 1,000 కోట్లు, దెబ్బతిన్న రహదారుల మరమ్మతుల కోసం రూ 500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో 1,883 కి.మీ రహదారుల నిర్మాణానికి రూ 85,000 కోట్ల ఖర్చుతో ప్రాజెక్టులు చేపట్టాలని ప్రతిపాదించగా రాబోయే 2 ఏళ్లలో రూ 1 లక్ష కోట్లు కేటాయించేందుకు కేంద్రం హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులుకూరి జగ్గయ్య, శాఖమూరి రామ్మూర్తి, పల్లెల నాగిరెడ్డి, గాడిపర్తి సురేష్, కొల్లి బ్రహ్మయ్య, కడియాల తాండవ కఅష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో పాస్టర్ల సమావేశం

ప్రజాశక్తి - మంగళగిరి

క్యాపిటల్ రీజియన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు పాస్టర్ బంతపురి రవి ప్రకాష్ అధ్యక్షతన మంగళగిరి మార్కండేయ కాలనీలో మంగళవారం బేతాళ మాన్షన్‌లో పాస్టర్ల సమావేశం జరిగింది. అనంతరం ఇటీవల చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో మత మార్పిడులు చేస్తున్నారని నిరాధారమైన ఆరోపణలతో అరెస్ట్ చేయబడ్డ , సిస్టర్స్ ప్రీతి మేరీ మరియు వందన ఫ్రాన్సిక్ లకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవుల పరిరక్షణ కోసం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో పలువురు దైవ సేవకులు పిల్లి దయా రత్న కుమార్ , బేతాళ సాల్మన్ రాజు , కడియం బుజ్జి బాబు , వనమా యేసు బాబు తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - తుళ్లూరు



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

వాట్సాప్ గవర్నెన్స్ పై మంగళవారం విద్యార్థులు తుళ్లూరులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఆర్ రమణ మాట్లాడుతూ, ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందించేందుకు వాట్సాప్ గవర్నెన్స్ దోహదపడుతుందని అన్నారు. ఇకపై ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అందించే సేవలను వాట్సాప్ ద్వారా సులభంగా పొందవచ్చని,తద్వారా శ్రమను, సమయాన్ని ఆదా చేసుకోవచ్చన్నారు. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచండి

తాడికొండ ఆగస్టు 5 గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జడ్పి సిఈఓ జ్యోతి బసు అన్నారు. మనమిత్ర కార్యక్రమంలో మంగళవారం పొన్నెకల్లు గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్యన్ని పరిశీలించారు. ఇంటింటికి చెత్త సేకరణ గురించి గ్రామస్థుల వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్త ప్రాధాన్యత గురించి వివరించారు .గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. వర్షాకాలం వలన దోమలు వృద్ధి చెందకుండా ఫాగ్గింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. కాళీ ప్రదేశాలలో నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కే .సమతా వాణి , ఈ ఓఆర్‌డి సాయి లీల, పంచాయతీ కార్యదర్శి షేక్ జానీ ,టిడిపి నాయకులు గుంటుపల్లి మధుసూదన్ రావు ,నెల్లూరు కాంతారావు సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కెఎల్‌యులో ప్రాజెక్టులు, స్టార్టప్‌లపైన విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్



కోచ్ స్వేత డి ఆర్యాను సన్మానిస్తున్న కేఎల్‌యు సిబ్బంది

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో వై 24 బ్యాచ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రాజెక్టులను, స్టార్టప్ లను ఎలా రూపొందించుకోవాలనే అంశం పైన ప్రముఖ వ్యాపార నిపుణురాలు, బహుళ బ్రాండ్ల స్థాపకురాలు, మహిళా అభివృద్ధి కోచ్ స్వేత డి ఆర్యా ముఖ్యవక్తగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ (సాక్) సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనారు. ఈ సందర్భంగా స్వేత డి ఆర్యా విద్యార్థులను ప్రేరేపించేలా తమ జీవన ప్రయాణాన్ని, తన అనుభవాలను విద్యార్థులతో పంచు కున్నారు. అభివృద్ధి, ప్రయాణం, వ్యాపారంలో ఎదురైన సవాళ్ళు, సమాజానికి ఉపయోగపడే విధంగా సమస్యలకు పరిష్కారాలు రూపుదిద్దుకోవడంపై ప్రాముఖ్యతను చూపారు. ఈ కార్యక్రమాన్ని స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ డైరెక్టర్ పి. సాయివిజయ్ వై-24 బ్యాచ్ సోషల్ ఇంటర్న్ షిప్ కార్యక్రమంలో భాగంగా విజయవంతంగా నిర్వహించినట్లు సాయి విజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రొ వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎ.వి.ఎస్. ప్రసాద్, డాక్టర్. వెంకట్రామ్, డాక్టర్. రాజశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్ హాజరయ్యారు.

వ్యక్తిగత విషయాలలో పార్టీలను లాగటం అమానుషం

ప్రజాశక్తి - పెదకాకాని



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

వ్యక్తిగత విషయాలలో పార్టీలను లాగటం అమానుషం అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మోపర్తి రాంబాబు అన్నారు. మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎకరం స్థలంలో 2019లో 30 సెంట్లలో కళ్యాణ మండపం నిర్మించడం జరిగిందని, 2020లో కరోనా కారణంగా కళ్యాణ మండపం నిర్వహణ జరగకపోవడంతో కెనరా బ్యాంక్ వారు దానిని వేలం వేశారని అయితే వేలానికి ఒక్క బ్రిడ్ రావడంతో నాలుగు కోట్ల ఆస్తిని కేవలం కోటి 50 లక్షలకే పాడుకున్నారన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ముందు వారిని సంప్రదించగా మరో కోటిన్నర ఇస్తే మండపాన్ని మీకు అప్పచెబుతామన్నారు. ఈ ప్రక్రియలో నాకు అప్పు ఇచ్చిన గ్రామస్తులు కూడా వాడితో సంభాషణలను జరిపేమన్నారు. అంతేకానీ ఎవరిని భయపెట్టి ప్రలోభాలకు గురి చేయలేదు అన్నారు.ప్రజల నుండి ఎప్పుడు ధూళిపాళ్ళ నరేంద్ర డబ్బులు ఆశించలేదు అన్నారు.తన స్థలం సిఆర్డిఏ మార్ట్ గేజ్‌లో ఉండటం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అంతరాయం కలిగింది అన్నారు.దీనిలో స్థానిక ఎమ్మెల్యే దూళిపాళ్ళ నరేంద్ర పేరుతో ఒక వార్త పత్రికలో వచ్చిన (ప్రజాశక్తి కాదు) కథనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అవినీతి రహితుడు ప్రజా శ్రేయస్సు కోరే ఎమ్మెల్యే పై ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. మూడు దశాబ్దాలుగా పార్టీకి ప్రజలకు సేవ చేస్తున్న ఎమ్మెల్యే పై ముఖ్యమంత్రి,పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ విచారించి నిజానిజాలను వెలికి తీయాలి అన్నారు.ఎమ్మెల్యేకు మంత్రి పదవి రాకుండా చేయడానికి ఇలాంటి కుట్రలు జరుగుతున్నాయి అన్నారు.

స్మార్టు మీటర్లకు వ్యతిరేకంగా విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ధర్నా

ఏఈలకు సంతకాలతో కూడిన వినతిపత్రాలు అందజేసిన నాయకులు



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న విజయ్‌కుమార్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

అదానీ కంపెనీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఇళ్లకు బిగించే ఆలోచనను ఉపసంహరించుకోవాలనీ, వివిధ రూపాలలో వేసిన విద్యుత్ అదనపు భారాలను రద్దు చేయాలని, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విద్యుత్తు స్మార్ట్ మీటర్ల రద్దు చేయాలని చేపట్టిన ఉద్యమానికి సిపిఎం మద్దతునిచ్చి అండగా ఉంటుందని పల్నాడు జిల్లా సిపిఎం కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. నెల రోజులుగా విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా వివిధ రూపాలలో చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలోని పలువార్డులలో ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి సంతకాలు సేకరణ చేపట్టారు. పట్టణంలో 19, 20, 21, 3, 17, 28, 5, 14 వార్డులలో సంతకాలు సేకరించి ఆయా వార్డుల పరిధిలోని సచివాలయాల వద్ద మంగళవారం ధర్నాలు చేపట్టి సచివాలయ అధికారులకు సంతకాలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. అనంతరం పట్టణ విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నాలో పాల్గొన్న విజయ్‌కుమార్ మాట్లాడుతూ అదాని కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా స్మార్ట్ మీటర్లను ఇళ్లకు బిగించి రూ.17వేలుగా ఉన్న ఒక్కొక్క మీటరు ధరను మొత్తం 93 నెలల్లో విని యోగదారుల వద్దే వసూలు చేస్తారని అన్నారు. విద్యుత్ లోడు పేరుతో అదనపు డిపాజిట్ వసూలు చేస్తారని అన్నారు. అదాని కంపెనీ సిబ్బంది మన ఇళ్లకు వచ్చి స్మార్ట్ మీటర్లు బిగించాలని చూస్తే అక్కడి ప్రజలందరూ ఐక్యంగా అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం విద్యుత్ కార్యాలయం పట్టణ ఏఈ పి.కిరణ్ కుమార్‌కు మూడువేల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గద్దె చలమయ్య, డి.విమల, పి.మహేష్, జె.రాజకుమార్, జి.రజిని, కే.దుర్గారావు, బి పానకాలు,ఏ వీరబ్రహ్మం, జి.సుసులు, పి ప్రభాకర్, పి రామారావు, ఏ ప్రసాద్ రావు, డి వెంకటేశ్వర్లు, షేక్ సైదులు, షేక్ సాయిబా, గంజి శ్రీను, ఎం హరిపోతు రాజు, షేక్‌మస్తాన్వలి, జి.ఉమాశ్రీ, ఉమా మహేశ్వరరావు, టి. లక్ష్మి, లింగయ్య, పి.సూర్యప్రకాశ రావు, కే.నాగేశ్వరరావు, సిహెచ్‌ఆంజనేయులు, టి.లక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి


మా ఇళ్లకు అదానీ స్మార్ట్ మీటర్లు బిగించవద్దు విద్యుత్తు పెంచిన చార్జీలు తగ్గించాలని కోరుతూ అమరావతి విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద వినియోగదారులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. పల్నాడు జిల్లా ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి భైరా పట్నం రామకృష్ణ సిఐటియు మండల కార్యదర్శి బి సూరిబాబు వైసిపి మండల కార్యదర్శి ధారా ప్రసాదు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం షిరిడి సాయి బాబా కంపెనీతో ఒప్పందాన్ని కొనసాగిస్తూ ఆదాని స్మార్ట్ మీటర్లని కొనుగోలు చేసి ఆ మొత్తాన్ని ప్రజల నుంచి వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోం దన్నారు. ఇప్పటికే విద్యుత్తుభారాలు పెరిగి ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సిపిఐ నాయకులు మనకోటి శ్రీనివాసరావు చెన్నకేశవులు ముని వేదాంతం సిపిఎం నాయకులు సయ్యద్ మెహదీన్ వలి వైసిపి నాయకులు ఆలపాటి వీరయ్య తోకల సూరిబాబు షరీఫ్ గుడ్ షెపర్ నాయకుడు లక్ష్మణ్ నాగబాబు లక్ష్మీశెట్టి ఏడుకొండలు కే. మధు వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అచ్చంపేట

అచ్చంపేట మండలంలో స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకించాలంటూ వామపక్ష నాయకులు పిలుపు నిచ్చారు. అచ్చంపేటలోని మెయిన్‌రోడ్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తూ సంతకాల సేకరణ చేశారు. అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద అధికారి అప్పారావు వినతిపత్రం అందజేశారు కార్యక్రమంలో వామపక్ష నాయకులు ఆర్. వెంకటేశ్వర్లు షేక్‌మస్తాన్, బుజ్జి సంపం గల ఏడుకొండలు షేక్ మీరావలి, షేక్ హసన్ పాల్గొన్నారు.



అమరావతిలో ...



అచ్చంపేటలో ...



చిలకలూరిపేటలో ...



కారంపూడిలో ...



ముప్పాళ్లలో ...

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణ, మండలాలలో గృహాలకు బిగించబోతున్న అదానీ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఉన్న శాఖా గ్రంథాలయం దగ్గర ధర్నా చేపట్టారు. కార్యక్రమానికి పట్టణ విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. విద్యుత్ ప్రధాన కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిలా కార్య దర్శి వర్గ సభ్యులు వై. రాధాకృష్ణ, సిపిఐ ఏరియాకార్యదర్శి తాళ్లూరి బాబూరావు, నల్లమల రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహనరావు, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అధ్యక్షులు యం.రాధాకృష్ణ, జిల్లా ముస్లిం సంక్షేమ సం ఘం నాయకులు బాజీ ప్రసంగించారు. స్మార్ట్ మీటర్లు వద్దని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని సంతకాలు సేకరించిన వినతి పత్రాన్ని రూరల్ విద్యుత్ ఏఈ సురేష్‌కు అందజేశారు. లోక్‌సత్తా రాష్ట్ర నాయకులు భాను ప్రసాద్ టి.ప్రతాప్ రెడ్డి, సాతులూరిబాబు, సాతులూరిలూథర్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, సిపిఐ ప్రముఖులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కారంపూడి

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ,), రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. కారంపూడి మండల సిపిఐ కార్యదర్శి షేక్. సైదా మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ కారంపూడి మండల మాజీ సహాయ కార్యదర్శి కూరాకుల వెంకట శివయ్య, ఒప్పిచర్ల కార్యదర్శి ఇందూరు. శ్రీనివాసరావు, మేకపోతు చినకోటిరెడ్డి, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలు తగ్గించి ఇళ్ళకు స్మార్ట్ మీటర్లను బిగించడాన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలనీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి బాలకృష్ణ అన్నారు. మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన, అనంతరం విద్యుత్ సంస్థ ఏఈ సుచరితకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గారా జాలయ్య, పఠాన్ సైదాఖాన్, చింతపల్లి నాగ మల్లేశ్వరరావు, కందిమళ్ళ సాంబశివరావు, మార్పుల వెంకట రెడ్డి, రావిపాటి వెంకటేశ్వర్లు, ఇందూరి సత్యనారాయణరెడ్డి, గొల్లప్రోలు నాగేశ్వరరావు, తోటబ్రహ్మయ్య, తోటవెంకటేశ్వర్లు, కందిమళ్ళ శ్రీనివాసరావు, గుమ్మ ఏడుకొండలు, దాసరి అప్పారావు తొండపి మస్తాన్‌రావు, నూకారపు సాంబ శివరావు, మల్లినేడి నాగేశ్వరరావు,కూరపాటి ప్రభాకర్ రావు, ఇగుదూరి పెద్దిరెడ్డి, నాయుడు నాగేశ్వరరావు, నాయుడు కోటేశ్వరరావు, మామిడాల మస్తాన్‌రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నకరికల్లు

స్మార్ట్ మీట్లకు వ్యతిరేకంగా ప్రజాసంఘాల ఆధ్వర్యం లో నకరికల్లులోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద లైన్‌మెన్ జయ బాబుకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం మండల కార్య దర్శి గాడిద మల్లు పిచ్చారావు మాట్లాడుతూ ఆదానీ స్మార్ట్ మీటర్లు వద్దనీ, ప్రభుత్వం ట్రూ అప్ చార్జీలను తగ్గించాలని నినాదాలు చేశారు. గ్రామంలోని సెంటర్లో ప్రతి షాపునకు తిరిగి స్మార్ట్ మీటర్లు వ్యతిరేకంగా సంతకాలు సేకరించి విద్యుత్ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ఊరి లక్ష్మారెడ్డి, అప్పిరెడ్డి, పిడిఎం, పల్నాడు జిల్లా అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి, ఎంసిపియుఐ జిల్లా సహాయ కార్యదర్శి మణి కంఠేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి మునీర్, మాల మహానాడు సోషల్ మీడియా ఇన్చార్జ్ గోదాబాల, ఎస్. రామాంజినాయక్, గోవిందనాయక్, కొండా నాయక్, చట్టు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్మార్ట్ మీటర్లను మా ఇళ్లకు బిగించవద్దు అని కోరుతూ పట్టణంలోని గాంధీనగర్ సచివాలయం వద్ద, కొండమోడు కరెంట్ ఆఫీస్ ఏడిఈ ఆఫీస్ వద్ద వామపక్ష కార్మిక ,రైతు, కూలి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం సంబంధిత అధికారులకు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. పలువురు నాయకులు మాట్లాడారు. ధర్నా కార్యక్రమంలో సిఐటియు నాయకులు తెలక పల్లి శ్రీనివాసరావు, బత్తులవెంకటేశ్వర్లు, దీకొండ వెంక టేశ్వర్లు, షేక్‌బాబు, ఎస్. సంపత్ కృష్ణ, వెంకయ్య, ఏఎఫ్ టుయు న్యూ నాయకులు కొండారెడ్డి చెన్నయ్య, అనిల్ కుమార్, ఆంజనేయులు, కొండలు, గౌస్య, జాన్‌బి, ఎఐటి యూసి నాయకులు అక్కనపల్లి బాలయ్య, శ్రీనివాస్‌రావు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

విద్యుత్ రంగంలో ఆదానీ స్మార్ట్ మీటర్లను గృహాలకు అమర్చకుండా నిలుపుదల చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ ఎన్.ధనలక్ష్మికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలని, విధించిన వివిధ రకాల విద్యుత్ సుంకాలను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్‌చార్జీలు తగ్గించాలన్నారు. షాపులకు అమర్చిన స్మార్ట్ మీటర్లు వెంటనే ప్రభుత్వం తొలగించి పాతమీటర్లను యధావిధిగా కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు గుంటూరు మల్లేశ్వరి, రైతు సంఘం పెదకూరపాడు అధ్యక్షులు ఎం. మస్తాన్రావు, ప్రతి నిధులు పి శ్రీనివాసరావు, మంగమ్మ, యు.నరసయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

సిఐటియు, కెవిపిఎస్, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినుకొండ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా నాయకులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేయాలనీ లేనిపక్షంలో ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేసి ప్రజలపై విద్యుత్తు భారం మోపి చేతులు దులుపుకోవాలని చూడటం దుర్మార్గమన్నారు. అనంతరం వినుకొండ ఏడిఏ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బొంపూరి వెంకటేశ్వర్లు, నాయకులు వెంకటప్పయ్య, అంగలకుదురు ఆంజనేయులు, శివరామకృష్ణ, రంజాన్ బి, ముని వెంకటేశ్వర్లు, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెంటచింతల

విద్యుత్ సంస్కరణల పేరుతో స్మార్ట్ మీటర్లు ఏర్పాటును వ్యతిరేకిస్తూ వామపక్ష నేతలు రెంటచింతల విద్యుత్ సబ స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. పలువురు నేతలు మాట్లాడుతూ విద్యుత్తు ప్రైవేటీకరణ నిలిపివేయాలనీ, సర్దు బాటు చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోస పూరిత బడా కంపెనీలకు ఊడిగం చేయొద్దని విమర్శించారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతిని అందజేశారు. కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు తిక్క నాగేశ్వర రావు, రంగనాయకులు ఎం.సామ్యూల్ బి.మరియదాసు, రత్తయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పేద మధ్యతరగతి కుటుంబాలపై భారం పెరిగేలా స్మార్ట్ మీటర్ల బిగింపు, విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నాయకులు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, సిపిఎం నాయకులు బండ్ల మహేష్, ఎంసిపిఐయు, జెబిపి పార్టీల నాయకులు మాచవరపు నాగేశ్వరరావు, జెట్టిపాలెం వెంకటేష్, జాంబవంతరాజు విద్యుత్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకించాలనీ, ముందుగానే డబ్బును చెల్లించి కరెంటు కొనటం పేదవారికి కష్టంతో కూడుకున్న పని అన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న నేటి మంత్రి నారాలోకేష్ ప్రజలకు స్మార్ట్ మీటర్లపై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. అనంతరం డిఈ కార్యా లయంలో వినతిపత్రాన్ని అందజేశారు. సిపిఐ మాచర్ల, దుర్గి సెక్రటరీలు ఎం.బాబురావు, కాలా శివయ్య, కె.బ్రహ్మ చారి, ఎన్.రంగస్వామి, వి.చిన్న రామయోగి, కె.కిరణ్, వీరాచారి, బ్రహ్మాచారి, సి.అమరేశ్వరరావు, గరటారావు పాల్గొన్నారు.



మాచర్లలో ...



రెంటచింతలలో ...



నకిరేకల్లులో ...



పిడుగురాళ్లలో ...



పెద్దకూరపాడులో ....



వినుకొండలో ...






మంగళగిరి, నిడమర్రు, కొల్లిపర నిరసన తెలుపుతున్న వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు, పెదకాకానిలో విద్యుత్ ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజలను దోచుకునే
స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

ప్రజలను దోచుకునే స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని జిల్లాలోని పలు విద్యుత్ సబ్‌స్టేషన్లవద్ద సిపిఎం, సిఐటియు, వ్యవసాయ కార్మికల సంఘం, కెవిపిఎస్, ఇతర ప్రజా సంఘాల నాయకులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ధర్నాలు, నిరసనలు తెలిపి అధికారులకు వినపతి పత్రాలు అందజేశారు.



నిరసన తెలుపుతున్న వై.నేతాజీ తదితరులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రజలను విద్యుత్ చార్జీల పేరుతో దోచుకునే స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, సిఐటియు జిల్లా నాయకులు వై.నేతాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసి, అదాని స్మార్ట్ మీటర్లను బిగించేందుకు కూటమి ప్రభుత్వం పూనుకోవటం దుర్మార్గమన్నారు. వెంటనే స్మార్ట్ మీటర్లను రద్దుచేసి, ప్రజలపై విద్యుత్ బారాలు ఎత్తివేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చట్ట సంస్కరణ పేరుతో ప్రజలపై భారాలను వేయటం ఆపాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు అమిశెట్టి రంగారావు, కెవిపిఎస్ నాయకులు నాగ పోగు విజయరాజు, నల్లపు కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

విద్యుత్ ఛార్జీల పెంపు స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాలకు వ్యతిరేకంగా వామపక్షాలు రోడ్డెక్కాయి. గండాలయ పేటలోని విద్యుత్ ఏడి ఈ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఏడిఈ జి.సురేష్ బాబుకు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం పెరుగుతుందని, ఇప్పుడున్న సర్దుబాటు చార్జీలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం అదాని స్మార్ట్ మీటర్ల ను బిగించాలని రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నారని వారు మండిపడ్డారు. సిపిఎం పట్టణ పట్టణ కార్యదర్శి వి.వి.జవహర్‌లాల్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఏ ప్రభాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి వై.కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కెవిపిఎస్ ,యువజన సంఘాల నాయకులు నిడమర్రు 1వ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా ఉద్దేశించి కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో లేనప్పుడు రైతులు వద్దకు "వెళ్లి జగన్ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందని దానిలో భాగంగానే స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని విమర్శించారు. సిఐటియు రాజధాని డివిజన కార్యదర్శి ఎం.భాగ్యరాజ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జి.నాగేశ్వరరావు, కె.నాగేశ్వర రావు, కెవిపిఎస్ నాయకులు కైలా స్టాలిన్, ఎం.అంకమ్మరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు , బుల్లబ్బాయి, ఉన్నం నాగరాజు, కట్టెపోగు నానయ్య, సిఐటియు నాయకులు ఎం.రాజముని తదితరులు పాల్గొన్నారు.

ఐక్యప్రజావేదిక ఆధ్వర్యంలో

విద్యుత్ భారాలు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఐక్యప్రజా వేదిక ఆధ్వర్యంలో మంగళగిరి విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్య ప్రజా వేదిక నాయకులు వుద్దంటి దుర్గారావు, జాలాది జాన్ బాబు, భీమిరెడ్డి కోటేశ్వరి, గడ్డం అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపర మండల మున్నంగి గ్రామంలో రైతులు ధర్నా చేసి సచివాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. గతంలో మీటర్లు స్థానంలో కొత్త మీటర్లు ఏర్పాటు చేసినప్పుడు ప్రభుత్వమే తేవడం బిగించిందని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా. శివ సాంబిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మారెడ్డి రంగారెడ్డి, సామిరెడ్డి, అరిగా బోసిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

స్థానికి ఎన్టీఆర్ ధర్నా చౌక్ వద్ద పెదకాకాని సిఐటియు ఏఐటీయూసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సిఐటియు నాయకులు రాజా రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పుప్పాల సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి సిఐటియు మండల కార్యదర్శి రాజా రమేష్ సిఐటియు నాయకులు, కె.సత్యనారాయణ, బి.సాంబయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బట్టు శ్రీనివాసరావు కార్యదర్శి ఒగ్గు కోటేశ్వరరావు దానబోయిన సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

అదానీ స్మార్ట్ మీటర్లను బిగించవద్దని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడారు. ప్రజలపై వేసిన 2787 వేల కోట్ల రూపాయలు తిరిగి ప్రజలకు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గాలి నాగరాజు, రంగనాయకులు, పిచ్చయ్య, కుమార్, సుబ్బారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు

స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లోని సచివాలయం వద్ద సిపిఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడారు. అనంతరం పెదనందిపాడు విద్యుత్ కార్యాలయం వద్ద వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, సభ్యులు జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీనివాసరావు, నల్లమోతు రాజేంద్ర, ఫణిదపు భువనేశ్వరి, గోనె సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

సామాన్యులపై భారం పెరుగుతోంది..

విద్యుత్ స్మార్ట్ మీటర్లతో కార్పొరేట్లకు లాభాలు, సామాన్యులకు భారం పెరుగుతోందని మండల ప్రజాసంఘాల ఐక్యవేదిక నిరసన వ్యక్తం చేసింది. ఈ నిరసనలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, సీఐటీయూ మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, రైతు సంఘం నాయకులు జి. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పొనుగుపాడు గ్రామ సచివాలయం వద్ద రైతుసంఘ నాయకులు నిరసన తెలిపారు. అనంతరం సచివాలయ అధికారులకు అర్జీ ఇచ్చారు. రైతు సంఘం నాయకులు ఎర్ర మాసుకృష్ణ, కె.కోటేశ్వరరావు, కౌలు రైతు సంఘం నాయకులు వై.నాగేశ్వరరావు, కిషోర్, మణికంఠ, గోపి,టి. గోపి, సిఐటియు మండల నాయకులు మస్తాన్‌వలి పాల్గొన్నారు. అల్లవారి పాలెం విద్యుత్ సబ్స్టేషన్ వద్ద స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని అర్జీ ఇస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, రైతు సంఘం మండల నాయకులు జి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

అదానీ కంపెనీ స్మార్ట్ మీటర్లను కూటమి ప్రభుత్వం బిగించవద్దని సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నంబూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపి, అనంతరం పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ బాధ్యులు పాశం రామారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్


స్మార్ట్ మీటర్ల ప్రజలు వ్యతిరేకించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి వినియోగదారులను కోరారు. మంగళవారం గుడివాడ గ్రామంలోని సచీవాలయ అధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు సాంబిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బండి సుధాకర్, జ్యోతుల కోటేశ్వరరావు, బురదగుంట భాస్కరరావు, మత్తే రాజారావు, బండి మార్కు, జ్యోతుల బాబు, జ్యోతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావేదిక నేతల ధర్నా..

విద్యుత్ వినియోగదారుల ప్రజా వేదిక తెనాలి ఆధ్వర్యంలో మంగళవారం డీఈఈ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కొల్లి బాబు ప్రసాద్ మాట్లాడారు. అనంతరం ఎలక్ట్రికల్ ఎడిఈ అశోక్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్ వలి, జెవివి నాయకులు అహ్మద్ హుస్సేన్, బుద్ధిష్టి సొసైటీ రాష్ట్ర నాయకులు వై.అశోక్ కుమార్, ముఠా కార్మిక సంఘం నాయకులు జి.వి. సుబ్బయ్య, సిహెచ్. శేషగిరిరావు, కె శ్రీనివాసరావు, చిన వెంకటరావు, మోహన్, చిన్ని, పోస్టల్ నాయకులు పి.జోనేష్, ఆర్టిసి రిటైర్డ్ నాయకులు కె శంకరరావు, ఎస్.సుబ్రహ్మణ్యం, ఎం.ఆదినారాయణ, భవన నిర్మాణ సంఘం నాయకులు నాని, చిన్ని, రవికుమార్, వి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

విద్యుత్ స్మార్ట్ మీటర్లు వద్దని, పాత మీటర్ల విధానాన్ని కొనసాగించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని రాయపూడి విద్యుత్ భవనం వద్ద నిరసన తెలిపారు.






ప్రత్తిపాడు, పెదనందిపాడు, ఫిరంగిపురం, తెనాలిలో నిరసన తెలుపుతున్న నాయకులు, అనంతర విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



ఆశావర్కర్లతో మాట్లాడుతున్న శివాజీ

స్మార్ట్ మీటర్లపై ఆశ వర్కర్లకు అవగాహన

ప్రజాశక్తి - పెదకాకాని

ఆదాని స్మార్ట్ మీటర్లపై ఆశా వర్కర్లకు మంగళవారం సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ కరపత్రాలు పంచి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు ప్రజలను దోచుకోవటానికి ప్రభుత్వాలు వేస్తున్న ఎత్తుగడ అన్నారు.ఇప్పటికే కార్పొరేట్ కంపెనీలు మొదట సెల్ ఫోన్లు, డేటాను తక్కువ ధరకు అందించి వాటిని నిత్యజీవితంలో భాగంగా చేసి నేడు ఇష్టరాజ్యంగా చార్జీలు పెంచుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

నేటి ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - దుగ్గిరాల

దుగ్గిరాల బోసుబొమ్మ సెంటర్లో స్మార్ట్ మీటర్లను బిగించటానికి వ్యతిరేకిస్తూ కరపత్రాలు పంచి ప్రచారం చేశారు సందర్భంగా ఆరో తారీకు ప్రజా వేదిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దుగ్గిరాలలో సబ్‌స్టేషన్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, కౌలే రైతు సంఘం మండల అధ్యక్షుడు బి.అమ్మిరెడ్డి ఆరుమళ్ళ, ఏసు రత్న, కోటి, జ్యోతి బాబు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

స్మార్ట్ మీటర్లు వద్దంటూ నిరసన

పజాశక్తి - చేబ్రోలు

కరెంటు - భారాలు తగ్గించాలి, ఇళ్లకు స్మార్ట్ మీటర్లను బిగించవద్దు అని కోరుతూ మూడు రోజులుగా చేబ్రోలు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి మంగళవారం చేబ్రోలు ముట్లూరు సెంటర్లో ప్ల కార్డులు పట్టుకొని నిరసన తెలిపినట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి ప్రజలపై భారాలు మోపుతున్నారని అన్నారు. సంవత్సర కాలంలోనే విద్యుత్ ఛార్జీల పేరుతో 21 వేల కోట్ల రూపాయలు భారాలు మోపిన రాష్ట్ర ప్రభుత్వం, ఆగస్టు నెల నుంచి 18 వేల కోట్ల రూపాయలు అదనపు భారాన్ని వేయడానికి సిద్ధపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల జేబులు కొల్లగొట్టడమే టిడిపి టిడిపి ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తుందని అన్నారు. అదానీ కంపెనీ ఒప్పందం వల్ల లక్ష కోట్ల రూపాయల భారం ప్రజలపై పడనుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లకు బలవంతంగా మీటర్ బిగించాలని ప్రయత్నం చేస్తే అడ్డుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈ విద్యాసాగర్, నాని నాగరాజు, బి.భూషణం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్లు, ప్లాట్‌లను క్రమబద్ధీకరించుకోండి : కమిషనర్

ప్రజాశక్తి - మాచర్ల



వేణు బాబు, కమిషనర్

మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని అన్ని అనధికార లేఅవుట్లను, ప్లాట్‌లను క్రమ బద్ధీకరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 30వ తేదీ నాటికి అనధికార లేఅవుట్ ప్లాట్‌లలో కనీసం ఒక్కటైనా రిజిస్ట్రేషన్ అయితే అనధికార ప్లాట్‌లను రెగ్యులరైజ్ చేసి, చట్టబద్ధత కల్పించటానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. రెగ్యూలరేషన్ ఫీజు 50 శాతం, ఓపెన్ స్పేస్ ఫీజు రాయితీతోనే ప్లాట్స్‌ను సబ్ రిజిష్టర్ విలువ ఆధారంగా క్రమబద్ధీకరణ చేస్తారని చెప్పారు. జీవో జారీ చేయబడిన తేదీ నుండి 45 రోజులలో ప్లాట్ రెగ్యులరైజేషన్ చేయించుకుంటే పీనలైజేషన్‌ఛార్జ్‌లో 10శాతం, 45రోజుల నుండి 90 రోజు లలో ప్లాట్ రెగ్యులరైజనేషన్ చేయించుకుంటే పీలలైజేషన్ ఛార్జ్‌లో 5శాతం ప్రభుత్వం రాయితీని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు వసతి, నీటిసరఫరా, వీధి లైట్లు, మురుగు నీటి వసతి వంటి అభివృద్ధి గురించి ప్లాన్డు లేఅవుట్లు తయారు చేస్తారన్నారు. ప్లాట్ యజమానులు, లేఅవుట్‌దారులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు.

వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముందంజలో నిలపాలని విద్యార్థులకు విద్యతో పాటు ఆటపాటలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఉపాధ్యాయులకు సూచించారు. నరసరావుపేట మండలంలోని గోనేపూడి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పర్యటించారు. పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. అబ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. కూటమి ప్రభుత్వం కల్పించిన తల్లికి వందనం పథకం అందిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

జిల్లా బాల్ బ్యాట్మెంటెన్ జట్టుకు కావ్య ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



కావ్యను అభినందిస్తున్న పిన్సిపాల్

నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన కె.కావ్య జిల్లా బాల్ బ్యాట్మెంటెన్ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3న గుంటూరులోని ఎన్జీఓ క్లబ్‌లో ఉమ్మడి గుంటూరు జిల్లా బాల్ బ్యాట్మెంటన్ బాలబాలికల జట్ల ఎంపికలో సీనియర్ బాలికల విభాగంలో తమ కళాశాలకు చెందిన కె. కావ్య ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈనెల 29-31 వరకు ప్రకాశం జిల్లా, చేవూరులో నిర్వహించే అంతర్ జిల్లాల బాల్ బ్యాట్మెంటన్ పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా తరుపున కావ్య ప్రాతినిధ్యం వహించనున్నట్లు కళాశాల పీడీ ఈదర ఆదిబాబు తెలిపారు.

కళాశాల అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జెఎన్‌టియు కళాశాల అభివృద్ధి పనులను వేగవంతం చేసి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నరసరావుపేట మండలంలోని కాకాని గ్రామ పరిధిలోని జెఎన్‌టియు కళాశాలను డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019లో వైసిపి అధికారంలోకి వచ్చాక జగన్మోహన్ రెడ్డి సహకారంతో రూ 150 కోట్ల నిధులతో నిర్మాణ పనులు వేగవంతం చేసి అందుబాటులోకి తెచ్చారనీ, చివరి దశలో ఉన్న పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమం లో జడ్పిటిసి పి.చిట్టిబాబు వైసిపి నాయకులు కనకపుల్లారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

ప్రజాశక్తి - వినుకొండ

రైతులు అధిక ఆదాయం సాధించడమే లక్ష్యంగా ఉద్యాన పంటల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఉద్యాన పంట సాగుపై రైతుల్లో అవగాహన పెంపొందించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. వినకొండలో జరగనున్న కిసాన్ మేళా ఏర్పాటుపై మంగళవారం హార్టికల్చర్, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు సిబ్బందితో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఉద్యానవన పంట సాగును ప్రోత్సహిస్తున్నారని ఆదిశగా రైతుల్లో అవగాహన పెంపొందించి ఉద్యాన పంట సాగును పెంచాలని సూచించారు. ఉద్యాన పంటల ద్వారా తక్కువ పెట్టుబడితో రైతులు అధిక ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల రైతులకు ప్రభుత్వం సాయం చేస్తుందని, ఉద్యాన పంట సాగుకు రాయితీ కల్పిస్తుందని తెలిపారు. ఉద్యాన పంట సాగుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీ వివరాలను ప్రతి రైతుకు తెలియజేయాలని తెలిపారు. బహిరంగ మార్కెట్లో డిమాండ్ ఉన్న ఉద్యాన పంటలను సాగు చేసేందుకు రైతును ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, ఉపాధి హామీ, మైక్రో ఇరిగేషన్, ప్రకతి వ్యవసాయం, సెరి కల్చర్ అధికారులు పాల్గొన్నారు.

ఎరువులను ఎక్కువ ధరకు అమ్మితే చర్యలు : తహశీల్దారు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ఎరువుల దుకాణ దారులు రైతులకు ఎంఆర్‌పి దరలకు మించి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ కిరణ్‌కుమార్ హెచ్చరించారు. మాచర్ల పట్టణంలో మార్క్‌ఫెడ్ ఆగ్రో సర్వీస్ సెంటర్ ఎరువుల దుకాణంలో మంగళవారం తహశీల్దార్, మాచర్ల వ్యవసాయ విస్తరణ అధికారి యం.మార్కండేయులు తనిఖీలు నిర్వహించారు. దుకాణంలోని ఎరువుల ఫిజికల్ స్టాక్, స్టాక్‌రిజిస్టర్‌ను పరిశీలించారు. డీలర్ బిల్ పుస్తకాలు, ఇన్వాయిస్ కాపీలను తనిఖీ చేసారు. రైతులకు అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలని, రైతులకు కొనుగోలు బిల్లులను తప్పనిసరిగా ఇవ్వాలని, ఎరువులను ఎంఆర్‌పి ధరకు మించి అమ్మరాదని షాపుల నిర్వాహుకులను ఆదేశించారు.

ప్రజాశక్తి - నకరికల్లు

రైతులకు కావలసిన ఎరువులను ఎమ్మార్పీ ధరల కన్నా అధిక రేట్లకు అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ పుల్లారావు హెచ్చరించారు. నకరికల్లోని ఎరువుల దుకాణాలను మంగళవారం ఆయన అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో సోర్స్ ఆఫ్ సప్లై స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్లు, ఎరువుల నిలువలను పరిశీలించారు. తహశీల్దార్ మాట్లాడుతూ రైతులకు జారీ చేయు విక్రయ రసీదులపై దుకాణదారుని సంతకం తప్పనిసరిగా ఉండాలని డీలర్లను హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి దేవదాసు, డీలర్లు పాల్గొన్నారు.

పేదలకు భరోసా సీఎం సహాయనిధి

ప్రజాశక్తి - వినుకొండ

పేద రోగులకు సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు తెలిపారు. మంగళవారం చీఫ్ విప్ కార్యాలయంలో బాధితులకు సీఎం సహాయనిది చెక్కులను అందజేశారు. నియో జవర్గంలోని 60మంది లబ్దిదారులకు రూ. 41 లక్షల 69 వేల చెక్కులను బాధితులకు ఆంజనేయులు అంద జేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కూటమి నాయకులుపాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణం 31వ వార్డుకు చెందిన చుండూరి నాగలక్ష్మి నెలలు నిండకుండానే పుట్టిన శిశువు అనారోగ్యానికి గురయ్యాడు. విషయాన్ని మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడ వల మహేష్ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేసిన రూ. 5లక్షల పత్రాన్ని టిడిపి నాయకులు బాధితులకు అంద జేశారు. 31వ వార్డు టీడీపీ అధ్యక్షులు షేక్ కరీముల్లా, వార్డు ప్రధాన కార్యదర్శి పి.సంపత్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వి. హనుమాన్, బిట్రా నాగరాజు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు ఏసు మరియమ్మ ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



ఏసు మరియమ్మను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ వైవి నారాయణ

నరసరావుపేట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ స్కూల్‌లో ఈ నెల 3న యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగ పోటీలలో పి.ఏసు మరియమ్మ ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిందని తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ఫౌండర్ ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ తెలిపారు. మంగళవారం జొన్నలగడ్డ గ్రామ పరిధిలోని కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థిని ఏసు మరియమ్మను యోగ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. రంగలక్ష్మిని సత్కరించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ జిల్లా స్థాయి యోగా పోటీలలో వివిధ కళాశాలలకు చెందిన 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా తమ కళాశాల విద్యార్థిని ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కళాశాల చైర్మన్ వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు,సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ నల్లబోతు వెంకట్రావు, ట్రెజరర్ దండ బ్రహ్మానందం, వైస్‌చైర్మన్ బత్తినవాగేశ్వరరావు అభినందనలు తెలిపారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యువతకు ఉచిత శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మిలీనియం సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ కంపెనీ ఆధ్వర్యంలో యువతకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కంపెనీ మేనేజర్ పి. రాజు సూచించారు. ఆయన మాట్లాడుతూ సాఫ్ట్వేర్ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ రంగంలో అగ్రగామి సంస్థ మిలీనియం సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ కంపెనీ శార్వాణి రెడిమిక్స్ సమీపంలో ఎల్‌టి నగర్‌లో నెలకొల్పి యువతకు ఉచిత వసతి, శిక్షణ, ఉపాధి అవకాశం కల్పిస్తున్నామన్నారు. శిక్షణా తరగతులలో చేరాలనుకున్న వారు 10వ తరగతి టిసి, తెల్లరేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, 4 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, బ్యాంక్ పాస్‌బుక్ తీసుకురావాలన్నారు.మరిన్ని వివరాలకు నెంబర్ : 9666947527ను సంప్రదించాలన్నారు.

పిహెచ్‌సిలో ఆశా డే

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక భావన రుషినగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీటీసీ కౌన్సిలర్ కే. హనుమంతరావు హాజరై మాట్లాడుతూ హెచ్ఐవి పరీక్ష ప్రాముఖ్యత, హెచ్ఐవి వచ్చే మార్గాలు, హెచ్ఐవి వచ్చాక అందించే చికిత్స, సుఖవ్యాధులు, తల్లి నుంచి బిడ్డకు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. టీబీ, ఏపీ సాక్స్ చేస్తున్న వివిధ రకాల కార్యక్రమాలపై ఆశా వర్కర్లకు అవగాహన కల్పించారు. డాక్టర్లు నాగలక్ష్మి, జీతేంద్ర, సాయికుమార్, హేమంత్, టీబీ హెచ్. వి.లావణ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురజాల పిహెచ్‌సిలో సిఐటియు ఆశ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు పి.జ్యోతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. శ్రామిక మహిళ కన్వీనర్ డి శివకుమారి హాజరై మాట్లాడుతూ ఆశ వర్కర్లపై పని భారం పెరిగిందని, ఏఎన్ఎంలు చేయాల్సిన డ్యూటీలు ఆశాలతో చేయిస్తున్నారని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఎతీఎవస్త్ర పరిష్కరించాలని అన్నారు. అనంతరం మాడుగుల పిహెచ్సి అధ్యక్షురాలుగా పి వెంకటరమణ ప్రధాన కార్యదర్శిగా సుమతి, గురజాల పీహెచ్‌సి కమిటీ అధ్యక్షురాలుగా పి.సీత, ప్రధాన కార్యదర్శిగా పి.జ్యోతి వీరితోపాటు మరొక ఐదుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.



నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

తహశీల్దార్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నిరసన

ప్రజాశక్తి - మాచర్ల

జర్నలిస్టుల ఆరోగ్య కార్డుల రెన్యువల్, ప్రమాద బీమా పథకం పునరుద్ధరణ, నూతన అక్రిడేషన్లు, తదితర అపరిష్కృత సమస్యలకు పరిష్కారం కోరుతూ మంగళవారం మాచర్ల నియోజకవర్గ జర్నలిస్టులు పట్టణంలో ప్లకార్డులు చేతబూని, నినాదాలు చేస్తూ స్థానిక సిటి కేబుల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఏపియుడబ్ల్యూజె జర్నలిస్టు యూనియన్ నాయకులు విద్యాధరణి మురళి, గాడిపర్తి శ్రీనివాసరావు, నాయకులు ఉప్పుతోళ్ళ రమేష్, ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విలేకర్లందరికీ ఇవ్వాల్సిన అక్రిడేషన్లను కుదించిందని, వాటినే ప్రస్తుత ప్రభుత్వం పొడిగిస్తుందని, ప్రభుత్వం తక్ష ణమే విలేకర్లందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రత, ఆరోగ్య సదుపాయాలు ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలని, హెల్త్‌కార్డులు తక్షణమే రెన్యూ వల్ చేయాలని అన్నారు. గతంలో అమలైన యాక్సి డెంట్ పాలసీ ని తిరిగి అమలు చేయాలన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ బత్తులవాణికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐదు మండలాల విలేకరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులను చైతన్య పరచండి

ప్రజాశక్తి-ఈపూరు

ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గుచూపేలా గ్రామ వ్యవసాయ, ఉద్యానశాఖ సహాయకులు చైతన్య పరచాలని పల్నాడు జిల్లా ప్రయిఔతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. అమలకుమారి అన్నారు. ఈపూరు రైతు సేవా కేంద్రంలో ఈపూరు, బొల్లాపల్లి, శావల్యాపురం మండలాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులకు మూడు రోజులపాటు ప్రకృతి వ్యవసాయ శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. భూమిని 365 రోజులు పాటు కప్పి ఉంచాలని దాని ద్వారా భూమికి నిరంతరం కర్బనం చేకూరి భూమి సారవంతం అవుతుందని అన్నారు. వినుకొండ ఏడిఏ రవి కుమార్ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం సాగు చేయడం ద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండించడంతో పాటు అధిక లాభాలు సాధించవచ్చన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ ఏడిఏ హనుమంతరావు మాట్లా డు తూ ప్రకృతి వ్యవసాయం విధానంలో భూసారం పెరిగి నీటి నిల్వ సామర్థ్యం మెరుగవటంతో పాటు తెగుళ్ల నుండి పంటలను కాపాడుకోవచ్చన్నారు. ఏవోలు ఆర్ రామారావు,ఆంజనేయులునాయక్, జిల్లాశిక్షకులు సైదయ్య, వినుకొండ డివిజన్ ఎంటి తిరుపతిరావు,డిటిటి శివలక్ష్మి, యూనిట్ ఇన్చార్జ్ ఆంజనేయులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ఆదేశాల 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని ఏడిఏ కెవి శ్రీనివాసరావు అన్నారు. నరసరావుపేట మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులు సాగు చేసిన ప్రత్తి పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఏరువాక కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ నగేష్ రైతులకు మొక్కజొన్న పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, వరిలో విత్తన రకాల గురించి వివరించారు. అనంతరం రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏడిఏ కెవి శ్రీనివాసరావు మాట్లాడుతూ లాభసాటి వ్యవసాయంపై వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు రైతులను చైతన్యం చేస్తారని తెలిపారు. డ్రోన్‌లతో పంటలపై పురుగు మందుల పిచికారి విధానాన్ని, యంత్ర పరికరాలు ప్రకృతి వ్యవసాయ సంబంధిత రసాయనాల గురించి వివరించారు. మండల వ్యవసాయశాఖ అధికారి ఐ.శాంతి మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు వినియోగించుకోవాలని బీమా చెల్లించేందుకు ఈనెల 14 చివరి తేదీ అన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్. హాజరబి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆశాల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

గత ప్రభుత్వ హయాంలో ఆశా వర్కర్ల సమస్యల పరిష్కరిస్తామని, ఒప్పందం చేసిన జీవోలను అమలు చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం దాటుతున్న ఆశాల న్యాయమైన సమస్యలు పరిష్కరించలేదని సిఐటియు గుంటూరు జిల్లా కార్యదర్శి అన్నారు. కుంచనపల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఆశా డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు గత ప్రభుత్వ హయాములో జరిగిన ఒప్పందాలలో రిటైర్మెంట్ 62 సంవత్సరా లకు పెంచుతామని, విధి నిర్వహణలో చనిపోయిన ఆశ వర్కర్లకు మట్టి ఖర్చులు ఇస్తామని, కాన్పు అయిన ఆశా వర్కర్లకు 6 నెలలు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేస్తామని హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కానీ, జీవోలను కానీ అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. అనేకసార్లు నిత్యావసర వస్తువులు ధరలు పెరిగిన, ఆశా వర్కర్లకు పనిభారం పెరిగిన కనీస వేతన చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. స్థానికంగా ఉన్న అధికారులు ఆశా వర్కర్లకు సంబంధం లేని పనులు కూడా చేయించడం దుర్మార్గమన్నారు. కనీసం క్యాజువల్ లీవులు, మెడికల్ లీవ్‌లు వారాంతపు సెలవులు లేకుండా పనిచేస్తున్నారని అన్నారు. ఆశా వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని సిఐటియు అనేక ఆందోళనలు, పోరాటాలు చేసిందని అన్నారు. పాలక పక్షాలు ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిం చడంలో విఫలమయ్యాయని అన్నారు. తక్షణమే కనీస వేతన చట్టాన్ని అమలు చేసి, సంక్షేమ పథకాలను ఆశా వర్కర్లకు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, నాయకులు నాగ పోగు విజయరాజు, ఆశా వర్కర్లు కోలంటీ శ్యామల, సంధ్య, ప్రసన్నకుమారి, లక్ష్మీ తిరుపతమ్మ, కె.భారతి, లక్ష్మి, మరియమ్మ, ఏఎన్ఎంలు సుమలత, కె.లక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

ప్రజాశక్తి - మేడికొండూరు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే ఘనంగా నిర్వహించారు. మండల ఆశాల యూనియన్ అధ్యక్షురాలు ఎస్.సుజాత ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. జిల్లా ఆశా యూనియన్ గౌరవ అధ్యక్షురాలు జి.రమణ మాట్లాడారు. ఖాళీగా ఉన్న పోస్టులను పునరుద్ధించాలి, వారి వృత్తికి ఒక ఐడి నెంబర్ ఉండటంతో డేటా ప్రోగ్రాంలో వారు ప్రభుత్వ ఉద్యోగులను గుర్తింపబడతారన్నారు. అందువలన ఆ ఐడి నెంబర్ తొలగించాలని ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ కార్యక్రమాలకు వారికి అమలు అయ్యేటట్లు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



మేడికొండూలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకురాలు రమణ



తాగునీటి ఉపకరణాలు, షింకులను ప్రారంభించన తహశీల్దార్

సాయి మంగ వెల్ఫేర్ సేవల అభినందనీయం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సమాజసేవకు తమవంతు చేయూతనిస్తున్న సాయి మంగా వెల్ఫేర్, వాసవి సొసైటీ సేవలు అభినందనీయమని తెనాలి తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక నరేంద్ర దేవ్ కాలనీ పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలలో త్రాగునీటికి ఏర్పాటుచేసిన ట్యాపులు, షింకులను ఆయన ప్రారంభించారు. అనంతరం సాయి మంగా వెల్ఫేర్ సంస్థ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి బి.సుధాకర్, ఆలపాటి కామేశ్వరరావు, డి.సత్యనారాయణ, అచ్యుత సాంబశివరావు, ఓ.మార్కండేయులు, రామకృష్ణారెడ్డి, మణికాంత్, హకీమ్ జానీ, ఆలపాటి శివకుమార్, వెచ్చా నాగరాజురావు, మాడ సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్‌హెచ్‌సిలో మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి - తాడికొండ

రోగులకు మెరుగైన వైద్య సేవలను ఆర్‌హెచ్‌సి కేంద్రం నందు అందిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖధికారి కె.విజయలక్ష్మి అన్నారు. మంగళవారం తాడికొండ లోని ఆర్‌హెచ్‌సి కేంద్రాన్ని ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి బుధవారం గైనకాలజీ సేవలందిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని గర్భిణులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి గురువారం గర్భిణీలకు స్కానింగ్ నిర్వహించబడునని తెలిపారు, అనంతరం స్కానింగ్ యంత్రాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వి.సుందరచారి, డాక్టర్ అభిరామ్, డాక్టర్ నళినిదేవి, సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.



స్కానింగ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న విజయలక్ష్మి

పురసేవ యాప్‌పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘ పరిధిలో సేవలను ఉపయోగించుకు నేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'పురసేవ' యాప్ పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ వి.లక్ష్మీపతిరావు చెప్పారు. ఈ యాప్‌పై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ప్రతి నెల 5వ తేదీన ర్యాలీ నిర్వహించినట్లు కమిషనర్ చెప్పారు. ర్యాలీలో ఎంహెచ్‌ఓ ఏసుబాబు, ఆర్వో రాంప్రసాద్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిపాలనా విభాగ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని పరిపాలన విభాగాన్ని ఆరు లక్షల రూపాయలతో ఆధునికరించారు. ఎంపీపీ షేక్ జబీన్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు అధికారులు మంగళవారం కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యకరంగా ప్రశాంతంగా విధులు సకాలంలో విధులు నిర్వహిస్తూ ప్రజల సమస్యలు సత్వరంగా పరిష్కరించగలుగుతారని అన్నారు. యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ మాట్లాడుతూ ఆధునికరణ చేపట్టిన అనంతరం ఉద్యోగులు ఉత్సాహంగా చురుకుగా పని చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత, పసుపులేటి సాయి చైతన్య, పసుపులేటి శ్రీనివాసరావు, చిలువూరు ఎంపిటీసీ మరియా రోజమ్మ, ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు, కార్యాలయ సూపరింటెండెంట్ వి.చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు

పెదపరిమిలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - తుళ్లూరు

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పెదపరిమి గ్రామంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం జరిగింది. గుంటూరు జిల్లా వ్యవసాయాధికారి ఐతా నాగేశ్వరరావు, మంగళగిరి ఎడిఎ తోటకూర శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రత్తి పైరులో సమగ్ర సస్య రక్షణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకం క్రింద అర్హత ఉండీ నగదు జమకాని రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని ఎడిఎ శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి.సంధ్యారాణి, విఎఎలు సాయి, సుష్మా, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు నూతలపాటి రామారావు పాల్గొన్నారు. అనంతరం వడ్డమాను గ్రామంలో సమావేశం నిర్వహించారు.

రైతులు పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వ్యవసాయం చేసే ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సుగుణ బేగం తెలిపారు. మంగళ వారం ప్రత్తిపాడు మండల పరిధిలోని పాతమల్లాయపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులకు ఎన్ ఎఫ్ ఎస్ ఎం స్కీమ్ ద్వారా 100% సబ్సిడీపై మినుము విత్తనాలు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ అధికారి గణేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వరి పంట ఇన్స్యూరెన్స్ తప్పనిసరిగా చేయించుకోవాలి

వరి పంట సాగు చేసే రైతులు తప్పనిసరిగా ఇన్స్యూరెన్స్ చేయించుకోవాలి అని వట్టిచెరుకూరు మండల వ్యవసాయ అధికారి చందోలు సునీత అన్నారు. మంగళ వారం వట్టి చెరుకూరు మండలం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు డిజిటల్ క్రాప్ సర్వే చేయించుకోవాలన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో వరి పంటకి ఇన్స్యూరెన్స్ చేయించుకోవడానికి ఆఖరు తేదీ ఆగస్టు 14 వరకు ఉదని తెలిపారు. వరి పంట సాగు చేసే రైతులు తప్పని సరిగా ఇన్స్యూరెన్స్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ అధికారి త్రినాథ్ మరియు రైతులు పాల్గొన్నారు.

కార్మికుల శ్రమ దోపిడీని కార్పొరేషన్ అధికారులు నివారించాలి..





మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి, మంగళగిరిలో నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న ఎం బుక్ కార్మికులను దోచుకుంటున్న కాంట్రాక్టర్‌పై కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి అన్నారు. మంగళవారం సాయంత్రం మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఎం బుక్ కార్మికుల నిరసన శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు. పారిశుధ్య కార్మికులుగా బడుగు బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు పని చేస్తారని అన్నారు. న్యాయంగా నెలకు 15000 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కాంట్రాక్టర్ 5000 కట్ చేసుకుని పదివేల రూపాయలు ఇవ్వడం దారుణమని అన్నారు. మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేతనం బ్యాంక్ అకౌంట్లో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు జె.నవీన్ ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య కార్మికుల శ్రమ దోపిడీపై కార్పొరేషన్ అధికారులు, మంత్రి నారా లోకేష్ స్పందించాలని సిఐటియ జిల్లా నాయకులు ఎం.రవి అన్నారు. ఎం బుక్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో మూడవ రోజు అయిన మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట మోకాళ్ళపై నిలబడి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ టిడిపికి చెందిన కాంట్రాక్టర్ ఎం బుక్ కార్మికుల ఒక్కొక్కరి దగ్గర 5000 రూపాయలు కాస్తున్నారని విమర్శించారు. సిఐటియు జిల్లా నాయకులు బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంట్రాక్టర్ బెదిరిస్తే బెదిరిపోరని అన్నారు. శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికుల సమస్యలను వెంటనే అధికార యంత్రాంగం, స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ స్పందించి పరిష్కరించాలని అన్నారు. కెవిపిఎస్ నాయకులు జె.నవీన్, వై.కమలాకర్, సిఐటియు జిల్లా నాయకులు ఎస్.ఎస్.చెంగయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ, ఫెడరేషన్ నాయకులు నారాయణమ్మ, రజిని, పుణ్యవతి పాల్గొన్నారు.

ఘనంగా జనసేన నాయకులు గంజి చిరంజీవి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి

మాజీ ఆప్కో ఛైర్మన్, మాజీ మంగళగిరి మున్సిపల్ ఛైర్మన్, జనసేన పార్టీ నేత గంజి చిరంజీవి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు జనసేన సీనియర్ నాయకులు కంకణాల శంకర్ గారి ఆధ్వర్యంలో ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ & ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని కేక్ కట్ చేశారు. సందర్భంగా పలువురు జనసేన పార్టీ నాయకులు చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, ఎం టి ఎం సి కార్యదర్శి బళ్ళ ఉమామహేశ్వరావు, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న చిల్లపల్లి శ్రీనివాసరావు, తదితరులు

అనుమతి లేకుండా గైర్హాజరైతే చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

వార్డు సచివాలయ కార్యదర్శులు సమయ పాలన పాటిస్తూ, కార్యాలయ పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం కమిషనర్ శనక్కాయలఫ్యాక్టరీ దగ్గరలోని 32, 33, 38, కుగ్లర్ హాస్పిటల్ రోడ్డులోని 34, గుంటూరు వారితోటలోని 29, 30, 34, 38 సచివాలయాలను ఆకస్మికతనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్లు తనిఖీ చేసి సచివాలయ కార్యదర్శుల హాజరు సక్రమంగా లేకపోవడం, పని వేళల్లో మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయకుండా వెళ్ళడం గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా సచివాలయాల పరిధిలో మూమెంట్ రిజిస్ట్రర్‌లో వివరాలు నమోదుచేయని కార్యదర్శులు తమను కలిసి వివరణ ఇవ్వాలని, సచివాలయంలో ఎవ్వరూ లేకుండా తాళం వేసిన 34వ వార్డ్ సచివాలయం కార్యదర్శులకుషోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఇక నుండి వార్డు సచివాలయాలను ప్రతిరోజు ఆకస్మిక తనిఖీలు చేస్తామని, కార్యదర్శులు ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించకుంటే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ సర్వేలు లేదా ఇతర కార్యక్రమాలు ఉంటే తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని, సెలవులు తమ నోడల్ అధికారి గానీ, విభాగ అధికారి ద్వారా మంజూరు చేయించుకోవాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రజల సర్వీస్ రిక్వస్ట్‌లు పెరగాలన్నారు. ప్రతి కార్యదర్శి తమ విభాగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు.

ఆర్‌జెడికి ప్రభుత్వ ఉపాధ్యాయుల అభినందన


ఆర్‌జెడిని సత్కరిస్తున్న సంఘం నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రధానోపాధ్యాయులకు, స్కూల్ అసిస్టెంట్లకు వివిధ మండలాల్లో ఎంఇఒ-1లుగా పూర్తి అదనపు బాధ్యతలు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చినందుకు పాఠశాల విద్య ఆర్‌జెడి బి.లింగేశ్వరరెడ్డికి ప్రభుత్వ ఉపాధ్యా యుల సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆర్‌జెడిని సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ యాజమాన్య ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్నటువంటి వివిధ సమస్యలను ఆర్‌జెడి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం గుంటూరు జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్. చలపతిరావు, జిల్లా అధ్యక్షులు ఎంఎం.షరీఫ్, ప్రధాన కార్యదర్శి డి.యల్లమందరావు, నూతనంగా ఎంఇఒగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.ఉషాకుమారి, కెఎస్ఎన్ ప్రసాద్, జె.సుదేష్‌బాబు, డి.రాజు, ఇతర జిటిఎ నాయకులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష సిఆర్‌ఎంటిలకు వేతనాలు చెల్లించాలి : జెఎసి

ప్రజాశక్తి-గుంటూరు : సమగ్ర శిక్షలో పనిచేస్తున్న సిఆర్‌ఎంటిలకు తక్షణమే వేతనాలు చెల్లించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు ఒక ప్రకటనలో కోరారు. సిఆర్‌ఎంటిలకు తమకు సంబంధం లేని పనులను చేయలేదనే పేరుతో జిల్లాలో 70 మందికి పైగా షోకాజు నోటీసులు ఇవ్వటం సరికాదన్నారు. కేటాయించిన విధులలో ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని, కానీ సంబంధం లేని పనులు చేయమని చెప్పటం సరికాదన్నారు. సిఆర్‌ఎంటిలు వారి జాబ్‌చార్ట్‌కు అనుగుణంగా పనిచేస్తున్నారని, ఏళ్ల తరబడి పనిచేస్తున్నా వేతనాల్లో పెరుగుదల లేకపోగా, అదనపు పనులు చేయించాలనుకోవటం సరికాదన్నారు. అంతేకాకుండా ఉద్యోగుల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, వాటిని తక్షణమే చెల్లించాలన్నారు.ఉద్యోగుల ప్రయోజనాలకు భంగం కలిగే విధంగా ఏ విధమైనటువంటి చర్యలు తీసుకున్నా తీవ్ర ప్రతిఘటన ఉంటుందని, జీతాలు చెల్లించకుంటే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిప్యూటీ డిఇఒ, డిఎస్ఒ, ఉపాధ్యాయులు

ఇన్‌స్పైర్ రిజిస్ట్రేషన్లు ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఇన్‌స్పైర్ మానక్ 2026పై ఓరియెంటేషన్ కార్యక్రమం స్థానిక పరీక్ష భవన్‌లో జిల్లా సైన్స్ అధికారి షేక్.గౌసుల్‌మీరా అధ్యక్షతన నిర్వహించారు. గుంటూరు డివిజన్ పరిధిలోని సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి జి.యేసురత్నం మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల నుండి విధిగా ఇన్‌స్పైర్ మానక్ రిజిస్ట్రేషన్లు జరిగే విధంగా చూడాలన్నారు. ప్రాథమికన్నత పాఠశాలల నుండి 3, ఉన్నత పాఠశాలల నుండి 5, హైస్కూల్ ప్లస్ నుండి 7 నామినేషన్లు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరి, పరిశీలనా నైపుణ్యం మెరుగుపరిచి భావి శాస్త్రవేత్తలను తయారు చేయాలని అన్నారు. డిఎస్ఒ గౌసుల్‌మీరా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వివరించారు. రిసోర్స్ పర్సన్లు డి.శివశంకరరావు, సృజనాత్మక ఆలోచనలను ఎలా ప్రాజెక్ట్‌గా రూపొందించాలో వివరించారు. డి.వి.రమణ సాంకేతిక అంశాలను, పి.మల్లిఖార్జునరావు ప్రాజెక్ట్‌ను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసే విధానం, ఎం.అప్పారావు పాఠశాలల్లో సైన్స్ బోధన పరిష్కారాన్ని అన్వేషించటం గురించి వివరించారు. విద్యార్థుల్లో ఆసక్తిని పెంచే ప్రాజెక్టుల తయారీ గురించి గంగాధర్, శ్రీహరి తెలియజేశారు. అనంతరం ఇన్‌స్పైర్ మానక్ పోస్టర్లను డిప్యూటీ డిఇఒ ఆవిష్కరించారు.

డిజిటల్ చెల్లింపులు - నగదు లావాదేవీలపై అవగాహన

ప్రజాశక్తి- తాడేపల్లి : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ద్వారా డైరెక్టర్ వి ఆంజనేయులు, మేనేజర్ వి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ తాడేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి అధ్యక్షతన డిజిటల్ చెల్లింపులు- నగదు రహిత లావాదేవీలపై మంగళవారంఅవగాహన వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో పదవ తరగతి విద్యార్థులకు బ్యాంకు చెల్లింపులు, ఆన్లైన్లో మోసాలను కట్టడి చేయటం, బ్యాంకు అకౌంట్లు సక్రమంగా వినియోగించటం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వర్క్ షాప్ అనంతరము విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు,ఫైళ్లు బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ బాబురావు, నరసింహ నాయక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు తాడేపల్లి మేనేజర్ కే భావన, యూనియన్ బ్యాంక్ మేనేజర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణను ఆపాలి

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న మాజీ శాసన మండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు

బీహార్‌లో గత రెండు నెలలుగా కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణను తక్షణమే నిలిపివేసి, వలస కార్మికుల ఓటు హక్కును కాపాడాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. మంగళవారం గుంటూరు, రామన్నపేటలోని జనచైతన్య వేదిక హాలులో బీహార్ ప్రత్యేక సమగ్ర సవరణపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఓటు హక్కును కల్పించాల్సిన భారతీయ ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ ద్వారా దాదాపు 32 లక్షలమంది వలస కార్మికుల ఓటు హక్కును హరించటం దుర్మార్గమని అన్నారు. భారతదేశంలోనే అత్యధికంగా వలస కార్మికులున్న బీహార్ రాష్ట్రంలో నూతన ఓటర్ల జాబితా రూపొందించాలని, ప్రతి ఒక్కరూ పౌరసత్వాన్ని నిరూపించుకునే జనన ధ్రువీకరణ పత్రాలను సమర్పించుకోవాలని కోరడం అవివేకమన్నారు. భారత ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వ ఏజెంటుగా మారిందని అన్నారు. ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తికి బదులు సీనియర్ కేంద్రమంత్రికి స్థానం కల్పించడం ద్వారా భారత ఎన్నికల సంఘం తటస్థ వైఖరికి తూట్లు పొడిచిందన్నారు. సుప్రీంకోర్టు ఇటీవల ఓటర్ల నమోదులో ఆధార్ కార్డ్, ఎన్నికల గుర్తింపు కార్డు, రేషన్ కార్డులను పరిగణలోకి తీసుకోవాలని పేర్కొనడం హర్షణీయమన్నారు. లౌకిక భావానికి తూట్లు పొడుస్తూ భారతదేశన్ని హిందూ రాజ్యాంగా మార్చాలనే ప్రయత్నంలో భాగంగానే దేశవ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుందన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం క్రమేణా స్వతంత్రతను కోల్పోతుందన్నారు. దేశంలో అట్టడుగున ఉన్న బీహార్‌లో 89 శాతం గ్రామీణ ప్రజలు, 70 శాతం అక్షరాస్యత, స్త్రీ సంతానోత్పత్తి రేటు 3.4 శాతంగా ఉంటూ అత్యధిక వలసలు కొనసాగుతున్న బీహార్‌లో రాబోయే ఎన్నికలు సజావుగా, నిజాయితీగా, నిష్పక్షపాతంగా జరగాలని కోరారు. మహారాష్ట్రలో గత ఎన్నికల్లో అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల మధ్య కాలంలో 39 లక్షల ఓటర్లు పెరగగా, బీహార్‌లో 65 లక్షల ఓటర్లు తగ్గారని, అందులో 36 లక్షల మంది వలస కార్మికులు ఓటు హక్కును కోల్పోతున్నారన్నారు. 1990-96 మధ్య టిఎన్ శేషన్ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా ఉన్నప్పుడు భారత ఎన్నికల సంఘం విధులకు, అధికారాలకు వన్నె తెచ్చారని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకుని బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ ద్వారా ప్రతిపక్ష పార్టీల ఓట్లను తొలగించే ప్రమాదం ఉందన్నారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డిఎఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ అన్ని రాజ్యాంగబద్ధ సంస్థలలో ప్రవేశించి వాటి స్వచ్ఛతను, స్వతంత్రతను దెబ్బ తీస్తున్నాయన్నారు. కార్యక్రమంలో విసికె పార్టీ నాయకులు జె.జయసుధ, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు సిహెచ్ పరమేశ్వర రెడ్డి, అధ్యాపక ఉద్యమ నాయకులు రవిచంద్ర, సామాజిక విశ్లేషకులు టి.ధనుంజయ రెడ్డి, డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి, రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి తదితరులు ప్రసంగించారు.

లాలాజల గ్రంథిని తొలగించిన వైద్యులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి


మీడియాకు వివరాల తెలియజేస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశశ్వి

ప్రాణాంతకమైన లాలాజల గ్రంథిని గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు శస్త్ర చికిత్స ద్వారా తొలగించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్వి రమణ మంగళవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. అత్యంత క్లిష్టమైన ఆపరేషన్‌తో జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ వై. కిరణ్ కుమార్ బృందం నిర్వహించారన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడుకి చెందిన అశోక్ అనే పేషంట్ 2 సంవత్సరాలు గా ముఖం వద్ద గడ్డతో బాధపడుతూ ఉన్నారు. మొదట పలు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందినప్పటికీ సమస్య తగ్గకపోవడంతో గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చారు. గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్ ఓపి చూసిన తర్వాత ప్రొఫెసర్ డాక్టర్ వై.కిరణ్ కుమార్ పరిశీలించి వెంటనే అడ్మిట్ చేసుకొని పలు పరీక్షలు చేయగా, లాలాజల గ్రంథి ట్యూమర్ (పారోటిడ్ గ్రంథి ట్యూమర్) అని నిర్ధారణ అయ్యింది. ఈ వ్యాధి సాధారణంగా లాలాజల గ్రంథి లో మిక్స్ పెరోటిడ్ ట్యూమర్ గా గుర్తించారు. అల్ట్రాసౌండ్,సిటి స్కాన్ చేయగా సూపర్ ఫీష్షియల్ లోబ్ నుండి వచ్చిన బినైన్ ట్యూమర్ గా తాత్కాలికంగా నిర్ణయించారు. తరువాత సూపర్ ఫేషియల్ ప్యారోటిడెక్టమీకి ప్లాన్ చేశారు. కొన్ని సార్లు ఈ గడ్డ మాలిగ్నంట్ ట్యూమర్ గా మారి క్యాన్సర్ గడ్డ పెరగడం వలన వస్తుంది. సమయానికి చికిత్స చేయకపోతే ఇది మెడనరాలు మరియు ఇతర అవయవాలకు వ్యాప్తి చెంది ప్రాణాంతకంగా మారుతుంది. రోగి కి పరిస్థితి వివరించి, శస్త్రచికిత్స తప్పనిసరి అని తెలిపారు. రోగి ఆరోగ్య సమస్యలు పరిగణనలోకి తీసుకొని, మత్తు వైద్యుల సహకారంతో అత్యంత నైపుణ్యంతో సుమారు రూ. 4 లక్షల ఖర్చు అయ్యే ఆపరేషన్ ను యన్.టి.ఆర్ వైద్య సేవ పథకం క్రింద పూర్తిగా ఉచితంగా పూర్తి చేశారని సూపరింటెండెంట్ తెలిపారు. రాడికల్ కన్సర్వటివ్ ప్యారోటిడెక్టమీ " ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం రోగిని నిరంతరం పర్యవేక్షిస్తూ చికిత్స అందించారు. ప్రస్తుతం రోగి పూర్తిగా కోలుకొని ఈ రోజు ఇంటికి డిశ్చార్జ్ అవుతున్నారు.ఆస్పత్రి వైద్యులు గోవిందనాయక్, సంతోష్, వినయ్, దీక్షిత్, తేజ, పోలయ్య, శాంసన్, చంద్రశేఖర్, మధుషాలినా, తానియా తదితరులు పాల్గొన్నారు.

రేపు వివిధ క్రీడాంశాల్లో ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ క్రీడాదినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు 7న పది క్రీడాంశాలలో అండర్ 22 పురుషులు, మహిళలకు జిల్లా స్థాయిలో ఎంపికలు, జోనల్, రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, హాకీ, ఆచార్య నాగార్జునా యూనివర్సిటీలో, అర్చరీ పొన్నూరు డిఎస్ఎ స్టేడియంలో, బాడ్మింటన్, బాక్సింగ్ గుంటూరు బిఆర్ స్టేడియంలో, బాస్కెట్‌బాల్ అంకిరెడ్డి పాలెం గ్రౌండ్‌లో, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ గుంటూరు టిజెపిఎస్ కాలేజిలో, వెయిట్ లిఫ్టింగ్ తెనాలి డిఎస్ఎ స్టేడియంలో నిర్వహి స్తున్నట్లు చెప్పారు. పోటీల్లో పాల్గొనే వారు పుట్టిన తేదీ ధృవపత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు సమర్పించాలన్నారు.

డంపింగ్ యార్డును పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఏటుకూరు రోడ్డులోని డంపింగ్ యార్డ్‌ని సమగ్ర సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రంగా అభివద్ధి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం డంపింగ్ యార్డ్‌ని ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి, తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఏటుకూరు రోడ్‌లోని డంపింగ్ యార్డ్‌ని చెత్త నిర్వహణలో ఆదర్శంగా, ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దడానికి ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. అందులో భాగంగా తొలుత యార్డ్ పరిసరాల్లో పచ్చదనం పెంపుదలపై దృష్టి సారించాలన్నారు. అలాగే వర్మీ కంపోస్ట్‌యూనిట్స్ పెంచాలని, మెటీరియల్ రికవరీ ఫెసిలిటి సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఇళ్ల నుండి వచ్చే హానికరమైన వ్యర్థాలను ప్రాసెస్ చేసే యూనిట్‌ని, చెట్ల కొమ్మలను ముక్కలు చేసే ఉడ్ చిల్లింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యార్డ్ పరిసరాల్లో కాన్ఫరెన్స్ హాల్ నిర్మాణం కూడా చేయాలని ఇంచార్జి ఎస్ఈ ని ఆదేశించారు.పర్యటనలో ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

యార్డును పరిశీలిస్తున్న కమిషనర్

